## కొనసాగుతున్న 'దలైలామా' వివాదం

టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా పునర్జన్మ అంశంపై మరోసారి వివాదం రాజుకుంది. ఈ విషయంలో దలైలామాకు ఎలాంటి అధికారం లేదని, ఆయనే తుది నిర్ణయం తీసుకోలేరని భారత చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా వైఖరిపై భారత ప్రభుత్వం, టిబెట్ ప్రవాస ప్రభుత్వం తీవ్రంగా స్పందించాయి.


# నిజం చెప్తాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక


## డీఆర్‌డీఓలో ఇంటర్న్ షిప్ అవకాశాలు...

దేశ రక్షణ రంగంలో కీలకమైన రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఇంజినీరింగ్, సైన్స్ విద్యార్థులకు ఒక చక్కటి అవకాశం కల్పిస్తోంది. తమ పరిధిలోని పలు ప్రయోగశాలల్లో వేతనంతో కూడిన ఇంటర్న్‌షిప్ (పెయిడ్ ఇంటర్న్‌షిప్) కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.


సూర్యాపేట | సోమవారం | 07-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:114 | పేజీలు: 4 | వెల: రూ.1/-



02

### పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎలాంటి

# మేలు జరగలేదు

**ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
- ఈ ఏడాది రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడి
- మధిరలో రూ.6.45 కోట్లతో ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు: భట్టి విక్రమార్క
- పేద ప్రజల సొంతింటి కలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది
- దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి ఇన్ని గృహాలు కేటాయించలేదు

ఖమ్మం,జూలై06,(నిజం చెపుతాం) పేద ప్రజల సొంతింటి కలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం తన సొంత నియోజకవర్గమైన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఆయన, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే రూ. 22,500 కోట్ల భారీ బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని భట్టి తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి ఇన్ని గృహాలు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదల కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. తాము రైతు భరోసా కోసం రూ. 17,500 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు.

## బీహార్‌ను క్రైమ్ క్యాపిటల్‌గా మార్చారు

**ఎన్డీయే ప్రభుత్వంపై రాహుల్ ఫైర్**


02

బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ఓ వ్యాపారి హత్య రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యంపై విపక్షాలు అధికార ఎన్డీయే కూటమిని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. పాట్నాకు చెందిన వ్యాపారి గోపాల్ ఖేమ్కా హత్య ఘటనతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది.

- పట్నాలో వ్యాపారి గోపాల్ ఖేమ్కా దారుణ హత్య
- ఘటనపై రాజుకున్న రాజకీయ దుమారం
- బీహార్‌ను నేరాల రాజధానిగా మార్చారన్న రాహుల్ గాంధీ
- అసెంబ్లీ ఎన్నికల ముందు సర్కార్‌పై విపక్షాల తీవ్ర దాడి
- పోలీసులు రావడానికి రెండు గంటలు పట్టిందన్న తేజస్వి యాదవ్


### శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న

## వరద ప్రవాహం



జూలై06,(నిజం చెపుతాం) ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం రోజురోజుకూ పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి ఈరోజు 1,30,780 క్యూసెక్కుల వరద శ్రీశైలం జలాశయానికి చేరుకుంటోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 67,399 క్యూసెక్కులుగా ఉంది.ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,084 క్యూసెక్కులు విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జున సాగర్‌కు అధికారులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 878.40 అడుగులకు చేరింది.

- ఒక్క రోజే పెరిగిన ఐదు అడుగుల నీటి మట్టం
- జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం జలాశయానికి లక్షా 30 వేల క్యూసెక్కుల వరద
- శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ కు 67 వేల క్యూసెక్కుల నీరు
- శ్రీశైలంలో ప్రస్తుత నీటి మట్టం 878.40 అడుగులు
- -శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 67,399 క్యూసెక్కులు



## వైభవంగా ఏకాదశి పూజలు

- ఉభయ గోదావరి జిల్లాల్లోని వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు
- తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనానికి బారులు
- ఉండ్రాజవరం, తణుకు వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ
- భక్తుల కోసం ఆలయ కమిటీల ప్రత్యేక ఏర్పాట్లు

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉభయ గోదావరి జిల్లాల్లోని ప్రసిద్ధ వైష్ణవాలయాలు భక్తజన సంద్రంగా మారాయి. పవిత్రమైన ఈ రోజున స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు పోటెత్తారు. దీంతో ఆలయ ప్రాంగణాలు గోవింద నామస్మరణతో మార్మోగిపోయాయి. తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తొలి ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తుల రద్దీని ముందుగానే అంచనా వేసిన దేవస్థానం పాలకవర్గం, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసింది.

### కాంగ్రెస్ పాలనలో

## ఎరువులకూ కరవు

- రాష్ట్రంలో ఎరువుల కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు
- రైతు భరోసా, రుణమాఫీతో పాటు ఎరువుల కరవు కూడా వచ్చిందని ఆరోపణ
- 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటుకు కారణమేంటని ప్రశ్న
- రూ. 266 యూరియా బస్తా ధర రూ. 325కి ఎలా పెరిగిందని నిలదీత
- ఎరువుల కృత్రిమ కొరతపై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


02

హైదరాబాద్,జూలై06,(నిజం చెపుతాం) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కష్టాలు తప్పడం లేదని, రైతు భరోసా, రుణమాఫీ హామీలతో పాటు ఇప్పుడు ఎరువులకు కూడా తీవ్రమైన కరవు ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వ్యవసాయం కోసం అప్పులు తెచ్చినా, కనీసం ఒక ఎరువుల బస్తా కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### సిద్దరామయ్య క్షమాపణలు

## చెప్పాల్సిందే


02

- హసన్ జిల్లా మరణాలకు కొవిడ్ టీకాలే కారణమని సీఎం అనుమానం
- దర్యాప్తులో టీకాలకు, మరణాలకు సంబంధం లేదని తేల్చిన నిపుణులు
- సీఎం సిద్ధరామయ్య ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్

### బ్రెజిల్‌లో మోదీకి

## ఆధ్యాత్మిక స్వాగతం

**గణేశ మంత్రంతో స్వాగతం పలికిన కళాకారులు**


02

- బ్రిక్స్ సదస్సు కోసం బ్రెజిల్ చేరుకున్న ప్రధాని మోదీ
- రియోలో 'ఓం గం గణపతయే నమః' మంత్రంతో ఘన స్వాగతం
- స్థానిక కళాకారుల ప్రదర్శనకు ప్రధాని మోదీ ముగ్ధులు
- ప్రతి కళాకారుడినీ అభినందించిన ప్రధాని
- మోదీని కలవడం జీవితంలో మర్చిపోలేమన్న కళాకారులు
- నాలుగు రోజుల పాటు బ్రెజిల్‌లో కొనసాగనున్న ప్రధాని పర్యటన

# సిద్ధరామయ్య క్షమాపణలు చెప్పాల్సిందే

కొవిడ్ టీకాల వల్లే గుండెపోటు మరణాలు సంభవిస్తున్నాయంటూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేకుండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా మాట్లాడటం అత్యంత బాధ్యతారాహిత్యమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తీవ్రంగా ఖండించారు. ప్రధాని మోదీపై రాజకీయ అక్కసుతోనే 'మేడిన్ ఇండియా' వ్యాక్సిన్‌పై కాంగ్రెస్ నిరాధార ఆరోపణలు చేస్తోందని, ఇందుకుగాను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.అసలేం జరిగిందంటే..!కొద్ది రోజుల క్రితం కర్ణాటకలోని హాసన జిల్లాలో 20 మందికి పైగా గుండెపోటుతో మరణించిన ఘటన కలకలం రేపింది. ఈ మరణాలపై స్పందించిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. వీటికి కొవిడ్ టీకాలే కారణమై ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై లోతైన దర్యాప్తు జరిపి, వాస్తవాలను నిగ్గు తేల్చాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించడమే కాకుండా, నిపుణులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశారు.నివేదికతో బట్టబయలుముఖ్యమంత్రి ఆదేశాలతో రంగంలోకి దిగిన నిపుణుల కమిటీ, హాసన మరణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఆ మరణాలకు, కొవిడ్ టీకాలకు ఎలాంటి సంబంధం లేదని కమిటీ తన నివేదికలో స్పష్టంగా తేల్చిచెప్పింది. బాధితులలో జన్యుపరమైన, మానసిక, పర్యావరణ సంబంధిత సమస్యలే గుండెపోటుకు ప్రధాన కారణాలని పేర్కొంది. దీంతో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని తేలిపోవడంతో, ప్రతిపక్ష బీజేపీ ఆయనపై విమర్శల దాడిని ఎక్కుపెట్టింది.మోదీపై అక్కసుతోనే కుట్ర: బీజేపీనిపుణుల కమిటీ నివేదిక అనంతరం హుబ్బళ్లిలో మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, సిద్ధరామయ్యపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మన శాస్త్రవేత్తలు ఎంతో శ్రమించి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా 'మేడిన్ ఇండియా' వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశారు. దాని ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుంది. ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి అత్యున్నత సంస్థలు ఎప్పుడో టీకాల భద్రతపై స్పష్టత ఇచ్చాయి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ కమిటీ కూడా అదే చెప్పింది. ఇప్పటికైనా సిద్ధరామయ్య తన తప్పును ఒప్పుకుని క్షమాపణ చెబుతారా?" అని నిలదీశారు.

# బ్రెజిల్‌లో మోదీకి ఆధ్యాత్మిక స్వాగతం..

బ్రిక్స్ దేశాల 17వ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి అక్కడ ఒక అపూర్వ, ఆధ్యాత్మిక స్వాగతం లభించింది. రియో డి జనీరో నగరంలో విమానం దిగిన ప్రధానికి, స్థానిక సంగీత కళాకారులు 'ఓం గం గణపతయే నమః' అనే సంస్కృత గణేశ మంత్రాన్ని ఆలపించి ఘనంగా స్వాగతం పలికారు.భారతీయ సంప్రదాయ సంగీతానికి బ్రెజిల్ సంగీత శైలిని జోడించి, అక్కడి గాయనీగాయకులు ఈ మంత్రాన్ని అద్భుతంగా ఆలపించారు. ఈ ప్రదర్శనను చూసి ప్రధాని మోదీ ఎంతో ముగ్ధులయ్యారు. ఆయన చేతులు జోడించి, చిరునవ్వుతో నిలుచుండిపోయారు. ఈ ఆధ్యాత్మిక స్వాగతం భారత సాంస్కృతిక వారసత్వం ప్రపంచవ్యాప్తంగా ఎంతగా విస్తరిస్తోందో తెలియజేసింది.కార్యక్రమం ముగిశాక, ప్రధాని మోదీ స్వయంగా ఆ కళాకారులను కలిసి అభినందించారు. ప్రతి ఒక్కరితో కరచాలనం చేసి, వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. "ప్రధాని మా ప్రదర్శనను ఇంతగా ఆస్వాదించడం మాకు ఎంతో ఆనందాన్నిచ్చింది. ఆయన మమ్మల్ని వ్యక్తిగతంగా కలవడం ఎప్పటికీ మరిచిపోలేం" అని కళాకారులు తమ సంతోషాన్ని పంచుకున్నారు.ప్రధాని మోదీ బ్రెజిల్‌లో నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఆయన అర్జెంటీనా నుంచి ఇక్కడికి చేరుకున్నారు. రియోలో జరిగే బ్రిక్స్ సదస్సు అనంతరం, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా ఆహ్వానం మేరకు రాజధాని బ్రసీలియాలో పర్యటిస్తానని ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలు కూడా సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ పాలనలో ఎరువులకూ కరవు

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మార్కెట్‌లో కేవలం రూ. 266కు దొరకాల్సిన యూరియా బస్తా ధర ఇప్పుడు రూ. 325కి పెరిగిందని, ఈ ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. కొంతమంది కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీని వెనుక ఎవరున్నారో తేల్చేందుకు తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని కేటీఆర్ అన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎలాంటి మేలు జరగలేదు

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే రూ.22,500 కోట్ల భారీ బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని భట్టి తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి ఇన్ని గృహాలు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదల కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. తాము రైతు భరోసా కోసం రూ.17,500 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు.ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల కోసం రూ.8 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని, డ్వాక్రా మహిళలకు రూ.లక్ష కోట్లతో రుణ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు.అనంతరం, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.6.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంతో పట్టణానికి కొత్త శోభ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీహార్‌ను క్రైమ్ క్యాపిటల్‌గా మార్చారు..

ఈ ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం తీవ్రంగా స్పందించారు. నితీశ్ కుమార్ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ ఎన్డీయే పాలనలో బీహార్ 'భారతదేశ నేర రాజధాని'గా మారిపోయిందని ఆరోపించారు. "ప్రస్తుతం బీహార్ దోపిడీలు, కాల్పులు, హత్యల నీడన బతుకుతోంది. ఇక్కడ నేరాలు సర్వసాధారణమైపోయాయి, ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది" అని ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం నుంచి బీహార్‌ను కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.మరోవైపు, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ కూడా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పట్నా నడిబొడ్డున ఈ దారుణం జరిగితే, ఘటనా స్థలానికి పోలీసులు చేరుకోవడానికి రెండు గంటల సమయం పట్టిందని ఆయన ఆరోపించారు. "ఇది చాలా భయంకరమైన సంఘటన. వ్యాపారవేత్తలు బీహార్ విడిచి వెళ్ళిపోవాలని చూస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ హత్యోదంతానికి సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ఎన్నికల ముందు ఈ ఘటన జరగడంతో, ఇది అధికార కూటమికి రాజకీయంగా ఇబ్బంది కలిగించే అంశంగా మారింది.

# ప్రతి ఒక్కరు శివుని అనుగ్రహం పొందాలి

**- డిండి మండలములో శివుని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ .**



డిండి జులై06 నిజంచెపుతాం :డిండి మండలం శేషాయికుంట గ్రామంలో తొలి ఏకాదశి సందర్భంగా శివాలయంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలమర్చుకోవాలని అని ఆయన అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజనేని వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, కృష్ణయ్య,గిరామోని శ్రీను, తదితరులు ఉన్నారు.

# ఏకగ్రీవంగా కుమ్మరి సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

**- జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 06(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల కేంద్రంలోని కృషి ఐటిఐ ప్రాంగణంలో దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్,కో-కన్వీనర్ ఓరుగంటి గోపాల్ సభ్యులు గుమ్మడి రమేష్,చిన్నగారి కృష్ణ, ఆధ్వర్యంలో నూతన మండల కన్వీనర్ సిలివేరు నరసింహ,కో-కన్వీనర్ ఎదునూరి నరేష్,కొయ్యడ లక్ష్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరితో పాటు భువనగిరి మండల కమిటీ సభ్యులుగా సిలివేరు చిన్న నరసింహ,దొమ్మాటి శ్రీశైలం,తాడూరి సత్యం,సిలివేరు అశోక్ దొమ్మాటి మహేష్,తాడూరి పాండు,తాడూరి మల్లేష్, నానంచెర్ల వెంకటేష్, నానంచెర్ల బాలలింగం,నానంచెర్ల వెంకటేష్ కుమ్మరి కులాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని ప్రమాణం చేసినారు. ఈ కార్యక్రమంలో చిన్నగారి బలరాం,తాడూరి ఆంజనేయులు,తాడూరి గణేష్,తాడూరి రాజ్ కుమార్,గుమ్మడెల్లి భాస్కర్,తాడూరి సత్యనారాయణ,గంగదారి జంగయ్య,తాడూరు బాల శంకర్, తాడూరి మధు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డ-లక్ష్మి దంపతులు





**- 20 వార్షిక బోనాలోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

చౌటుప్పల్,జులై6నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో కొలువైనల శ్రీశ్రీశ్రీ ఆందోల్ మైసమ్మ ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి-లక్ష్మి దంపతులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆంధోల్ మైసమ్మ ఆలయానికి వచ్చిన రాజ గోపాల్ రెడ్డి దంపతులకు ఆలయ పండితులు వేద ఆశీర్వచనం చేశారు.ఆందోల్ మైసమ్మ ఆలయంలో ఈనెల 12 నుండి జరిగే 20వ బోనాలోత్సవ ఆహ్వాన పత్రిక ను ఎమ్మెల్యే దంపతులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు,ఆలయ చైర్మన్ చిలుకూరి మల్లా రెడ్డి, ధర్మకర్తలు బుర్రి స్వామి గౌడ్,కంచర్ల ప్రవీణ్ రెడ్డి, అత్తాపురం అంజిరెడ్డి,గుండ్ల అశోక్,చింతపల్లి జంగయ్య,ఎల్లంకి రమేష్ చారి,మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్,మాజీ ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు తదితర మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతిక మొహరం పండుగ

**- కులమతాలకు అతీతంగా సోదర భావంతో ఘనంగా మొహరం పండుగ- షేఖ్ ఉమర్ అధ్యక్షులు**



డిండి జులై 06, నిజంచెపుతాం :డిండి మండలకేంద్రములో మొహరం పండుగను కుల మతాలకు అతీతంగా సోదర భావంతో అందరూ కలిసి మెలిసి జరుపుకున్నారు స్థానిక మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆపీల్ పాన్ షాప్ నందు బెల్లం పానీయాన్ని కులమాతలకు అతీతముగా అందరికీ అందించడం జరిగింది మరియు అందరు కలిసి మొహరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో మైనారిటీ కమిటీ అధ్యక్షులు షేఖ్ ఉమర్, కార్యదర్శి ఖయ్యుమ్, మాజీ అధ్యక్షులు షేక్ పీర్ ముహమ్మద్, మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ రషీద్ సభ్యులు ఎండి బాసిద్, మహ బూబ్ అలీ, మహమ్మద్ ఉమర్, పొలం లక్ష్మణ్, భీముడు, కాంపల్లి వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడులలో ప్రతిభ సాధించిన విద్యార్థులకు నగతి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



మునుగోడు జులై 06 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి, ప్రభుత్వ బడులను బ్రతికించుకోవడానికి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వినూత్న కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో నే ఏ ఎమ్మెల్యే చేయలేని విధంగా ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు చేయూత 2024-2025 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు సన్మానం,నగదు బహుమతి, ప్రతిభ పురస్కారాల ప్రధానంమొదటి స్థానం సాధించిన వారికి 15000 రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి 10000 రూపాయలు, తృతీయ స్థానం సాధించిన వారికి 7500 రూపాయలు నగదు బహుమతి.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 62 ప్రభుత్వ పాఠశాలల కు చెందిన 188 విద్యార్థినీ విద్యార్థులను సన్మానించి, ప్రతిభ పురస్కారంతోపాటు నగదు బహుమతి ని అందజేసిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిర్వహించారు.నేను, ఉపాధ్యాయులందరూ తల్లిదండ్రులందరం కష్టపడి ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలిఈ కార్యక్రమం ఇప్పటితో ఆగిపోదు ప్రతి సంవత్సరం నిర్వహిస్తాము. మేము 9 మంది సంతానం మా అమ్మ ఎంతో కష్టపడి మమ్మల్ని పెంచింది... ఊరందరూ లేవక ముందే మా అమ్మ లేచేది, అందరూ పడుకున్న తర్వాత మా అమ్మ పడుకునేదిమా అమ్మ కష్టాన్ని కల్లారా చూసిన నేను మా అమ్మ పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపడుతున్నాను

మీ పిల్లల భవిష్యత్తు కోసం ఏ సలహా ఇచ్చిన నేను స్వీకరిస్తాను ప్రభుత్వ బడులపై నమ్మకం కలిగించే విధంగా ముందుకు వెళ్దాం.

బహుమతితో పాటు ప్రతిభా పురస్కారాలు అందజేసిన స్కూళ్లు మరియు విద్యార్థుల వివరాలు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 62 పాఠశాలలు 189 మంది విద్యార్థులు మునుగోడు మండలం 8 పాఠశాలలు... 24 మంది విద్యార్థులు
చండూరు మండలం 7 పాఠశాలలు.. 21 మంది విద్యార్థులు
నాంపల్లి మండలం 5 పాఠశాలలు 16 మంది విద్యార్థులు
మర్రిగూడ మండలం 9 పాఠశాలలు 27 మంది విద్యార్థులు
గట్టుపల్ మండలం నాలుగు పాఠశాలలు 13 మంది విద్యార్థులు
చౌటుప్పల్ 21 పాఠశాలలు 64 మంది విద్యార్థులు
నారాయణపూర్ 8 పాఠశాలలు 24 మంది విద్యార్థులు నగదు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 6 (నిజం చెపుతాం) దేశ సామాజిక న్యాయం సాధనకు గొప్ప కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషిచేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ లో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది. స్వాతంత్ర్య సమర యోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిలకనగర్ డివిజన్లోని ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పరిణాల గీత ప్రవీణ్ ముదిరాజ్ షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షుడు కార్యదర్శి కమిటీ మెంబర్స్ చల్లానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది

# లింక్ రోడ్డు ప్రారంభం చేసిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 06(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గం మండల జగన్నాథ్ పూర్ నుండి పంచాగామ గ్రామం మధ్య లింక్ రోడ్డు ఆదివారం ప్రారంభం చెసి గ్రామం ల మధ్య అనుసంధానం చేసిన ఎమ్మెల్యే గారికి సన్మానం చేసి ధన్యవాదములు తెలిపిన గ్రామస్తులు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామం పెద్దలు పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ. శంకరయ్య స్వామి. మైనొద్దీన్. నరేష్ యాదవ్. విజయ్. రాములు. విర్ శెట్టి. విఠల్ యాదవ్. సుకుమార్. పండరి. శంకర్. అవప్ప. గౌడ్. . గ్రామ నేతలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కొర్రేముల అనుబంధ గ్రామాల గౌడన్నల కుల వృత్తి జీవన పోరాటానికి నా మద్దతు,





**- బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర గీత సెల్ కన్వీనర్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 6 ( నిజం చెపుతాం )భారతదేశం కుల వృత్తులు ఆధారిత గ్రామీణ వ్యవస్థకు గొడ్డలిపెట్టులాగా డబ్బే ప్రధానంగా కొంతమంది ఇష్టారీతిన వ్యవహరించడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి . ఘట్కేసర్ మండలం కొర్రేముల అనుబంధంగా వెంకటాపూర్, చౌదరిగూడ,నారపల్లి గ్రామాలకు చెందిన గౌడ సోదరులు కల్లుగీత కార్మికుల జీవన ఆదారం అయిన తాటి చెట్లను నరికేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల చర్యలకు నిరసనగా గౌడన్నల నిరవదిక నిరహార దీక్షకు సంఘీభావం ప్రకటించిన సుదర్శన్ రెడ్డి పంజల శ్రావణ్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ గౌడన్నల కుటుంబాలు రోడ్డున పడతాయి అని ప్రభుత్వం ముందుకు వచ్చి ఇటువంటి చర్యలను అడ్డుకోకపోతే అంతరించిపోతున్న జాబితాలో తరతరాలుగా తెలంగాణ సంప్రదాయం అయిన కల్లు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని,ఇప్పటికైనా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ విషయంపై దృష్టి సారించి గౌడన్నలకు సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆయన ఎక్సైజ్ అధికారులు కో ఆపరేటివ్ అధికారులతో మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముడుతలు బాలకృష్ణ గౌడ్ బిక్షపతి గౌడ్ తీగల రామన్న గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేన సలహాదారుడు కట్టదర్శన్ గౌడ్ ఏడు గ్రామాల గౌడ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# బాసర ఐఐఐటీ కీ ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 06(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మండలల పరిధిలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు బాసర ట్రిపుల్ఐటీ కీ ఎంపికైన విద్యార్థులకు ఆదివారం రోజున స్వర్గీయ పి. కిష్టారెడ్డి స్వగృహంలో సన్మానించారు. వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో నారాయణఖేడ్ పేరు రాష్ట్ర స్థాయిలో తీసుకు రావాలన్నారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులను అలంకరించాలని వారు తెలిపారు. విద్యార్థులు తమ గురువులకు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారిని గర్వించే విదంగా చూడాలన్నారు. ఐఐఐటీ కీ ఎంపికకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందంకీ శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, అవుటి శంకర్ ముదిరాజ్,లింగారెడ్డి



తాజా మాజీ ఎంపిటిసి,రఘుపతి రెడ్డి మాజీ సర్పంచ్,రవి పిఎసిఎస్ వైస్ చైర్మన్,రాధా కిషన్,జాల శంకర్, కిష్టన్న,శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి. గ్రామ నేతలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆషాడ తొలి ఏకాదశి....

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 06 (నిజం చెపుతాం) నారాయణపేట జిల్లాలో సరఫ్ బజార్లో వెలిసిన పాండురంగ టెంపుల్ లో ఆషాడ తొలి ఏకాదశి ఘనంగా నిర్వహించారు నారాయణపేట ప్రజలు అత్యధిక సంఖ్యలో ఈ దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ దేవాలయం అతి పురాతనమైనది చాలామంది ఈ దేవాలయానికి వచ్చే రుక్మిణి పాండురంగ దర్శించుకుని దీవెనలు పొందారు. ఈ దేవాలయంలో ఆషాడం ఏకాదశి నాడు ఉపవాస ఉంది మరుసటి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.



# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజచేసి ప్రొసీడింగ్ సర్టిఫికేట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 06(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల రుద్రరాం గ్రామంలో ఆదివారం రోజు ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసి ప్రొసీడింగ్ సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందచేసి పనులు ప్రారంభించినారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే గారికి శాలువాతో సన్మానించరు. అలాగే వారు మాట్లాడుతూ భవన నిర్మాణలు తొందరగా కంప్లీట్ చేయాలని అధికారులకు లబ్ధిదారులకు గ్రామం నేతలకు సూచించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ నాయకులు గ్రామం పెద్దలు చిలుకపల్లి జనార్ధన్,శేరి రాజు మాజీ సర్పంచ్లు,వినోద్ పటేల్ పార్లమెంట్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,శ్రీకాంత్ రెడ్డి,సంగారెడ్డి,బాబా సెట్,ఇంద్ర రెడ్డి,ఎసప్ప,ధనరాజ్



పటేల్,కాశినాథ్ పటేల్ గ్రామ నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే బాక్స్ క్రికెట్ అండ్ నెట్స్ నీ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**- చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జులై 6 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో ఆర్కే బాక్స్ క్రికెట్ అండ్ నెట్స్ ని ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా తమ సొంత కాళ్లపై నిలబడాలన్న గొప్ప సంకల్పంతో ముందుకు రావడం ఎంతో సంతోషమని ,బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేసుకున్న కేదారని అభినందిస్తూ మునుముందు తనకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని తెలుపుతూ వారు ఏర్పాటు చేసుకున్న బాక్స క్రికెట్ అండ్ నెట్స్ దినదిన అభివృద్ధి చెందాలని వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారుకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, యువకులు మొదలగువారి పేద ఎత్తున పాల్గొన్నారు,

# ఉప్పల్ పద్మావతీ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**- ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 6 (నిజం చెపుతాం) ఉప్పల్ డివిజన్ లోని అదివారం పద్మావతి కాలనీ లో కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్ డివిజన్ లోని అన్ని కాలనీలలో కమ్యూనిటీ హాళ్లను నిర్మాణం చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,మోదుగు మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,అరవింద్ శ్రీనివాస్, సల్ల ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మధు, శ్రీధర్ రెడ్డి, ప్రొఫెసర్ బిక్షం, వట్టపల్లి శ్రీనివాస్, తుమ్మల దేవేందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, కృష్ణ, గూడూరు నరసింహ రెడ్డి, ఎల్ ఎస్ ప్రసాద్, వేణు గోపాల్



రెడ్డి,బుచ్చిరెడ్డి, రమేష్, విజయ రాములు, సుబ్బారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అభి, ఆంజనేయులు, కాలనీ వాసులు పాల్గొన్నారు

# ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన







మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 6 (నిజం చెపుతాం) ఉప్పల్ మినీ శిల్పారామం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్య కళానిలయం గురువు లావణ్య బాగ్దేవీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. అంబ శాంభవి, అదిగో అల్లదిగో, శ్లోకాంజలి, స్వాగతం కృష్ణ , ఆలోకయే, అయిగిరినందిని, మూషిక వాహన, మహా గణపతిమ్, రామ రామ, చక్కని తల్లికి, కామాక్షి స్తుతి, ఇదిగో భద్రాద్రి అంశాలను తన్వి, దీప్తి, అవిలా, రుత్విక, యశ్విత, వర్ష, భవాని, రుచి, అదితి, వైష్ణవి, శరణ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. హారిణి, అంజనీ కుమారి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి...

**- పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల జులై 6 నిజం చెపుతాం న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ 52500/-చెక్కును ఆదివారం నాడు నేరేడుచర్ల పట్టణానికి చెందిన సి.ఏం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారుడు షేక్ గౌస్ కు అందించినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆసుపత్రుల్లో వైద్యం కొరకు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని అలాంటి నిరుపేదల కోసమే సీఎం రిలీఫ్ ఫండ్ కొంత ఊరట నిస్తుందన్నారు . ప్రస్తుతం పట్టణంలోని అన్ని విధాల అభివృద్ధికై నీటిపారుదల శాఖ మంత్రి మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల లోని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య పరిశ్రమ నేరేడుచర్ల చైర్మన్ పేరబోయిన వీరయ్య నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి వెంకటేశ్వర్లు, కొణతం రామిరెడ్డి,బొల్లెద్దు నాగరాజు, ఇంజమూరి శ్రీకాంత్, మెండే జాను, వాసు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ''స్థానిక'' సందడి...

**- ఒక్క ఛాన్స్ ప్లీజ్..,.!**
**- పట్టణాలు విడిచి గ్రామాల బాట పట్టిన ఆశావాహులు**
**- ఓటర్లకు పలకరింపులు, ఆర్థిక సహాయాలు, నేనున్నానంటూ భరోసా**
**- రిజర్వేషన్లలో మార్పు నేపథ్యంలో తీవ్ర ఉత్కంఠ**
**- ప్రభుత్వం పై పల్యాలపై విమర్శలతో విపక్షాలు**
**- పోటికి సై అంటున్నా యువత**



నాగారం జూలై 6. నిజం చెపుతాం రాజకీయంగా కొన్నాళ్లుగా నిశ్శబ్దంగా ఉన్న ఊర్లు, పల్లెలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చలు ప్రారంభమయ్యాయి. పల్లెల్లో ముందుగానే స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం నెలకొంది. ఏ చౌరస్తాలో, ఏ హెూటల్ లో, పదిమంది గుంపుగా ఉన్న చోట ఏ పార్టీ నుంచి ఎవరెవరు నిలబడుతున్నారు అనే చర్చలు జోరందుకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఈ నెలాఖరు వరకు విడుదల అయ్యే అవకాశాలు ఉండడంతో ఊళ్ళల్లో, పల్లెల్లో, రాజకీయ ఎన్నికల సందడి నెలకొన్నది. వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు అందుకు తగ్గట్టు ఏర్పాటు చేసుకుంటున్నారు. వివిధ వర్గాల ప్రజలకు, కుల సంఘాల నాయకులను, యువజన నాయకులను కలుస్తూ మాకు మద్దతు ఇవ్వాలని అడుగుతున్నారు. కొన్ని రోజులుగా స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పుడు, అప్పుడు, అంటూ ఊరిస్తూ వస్తుండడంతో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులతో పాటు ప్రతిపక్ష పార్టీలు నాయకులు ఎదురుచూస్తున్నారు. అధికార పార్టీతో పాటు అన్ని పార్టీలో ను స్థానిక సంస్థల్లో టికెట్ల కేటాయింపు ఎలా ఉంటుందనే ఉత్కంఠత నెలకొంది. ఏ క్షణమైనా రిజర్వేషన్ల ఖారారుపై ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ఆశావాహులు ఊర్లలో, పల్లెల్లో, ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటూ ప్రజల ఆదరణ చూరగొనేందుకు తిప్పలు పడుతున్నారు

# 40 కోట్ల మంది కార్మికుల పొట్ట కొట్టేందుకే నాలుగు లేబర్ కోడ్ చట్టాలు..

**- మామిడి సుధాకర్ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ )జిల్లా కమిటీ సభ్యులు**



నాగారం జులై 6.నిజం చెపుతాం40 కోట్ల మంది కార్మికుల పొట్ట కొట్టేందుకే కేంద్ర ప్రభుత్వం 27 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని టియుసిఐ జిల్లా కమిటీ సభ్యులు మామిడి సుధాకర్ ఆరోపించారు. ఆదివారం నాగారం మండలం పసునూరు గ్రామంలో టియుసిఐ నాయకులతో కలిసి ఈ నెల 9న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ టియుసిఐ గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం, అన్ని వర్గాల ప్రజల హక్కులను కాలరాస్తూ నిరంకుశ ఫాసిస్టు పాలను కొనసాగిస్తుందని ఆరోపించారు. ఒకే దేశం, ఒకే ఓటు, అంటూ, ఒకే పార్టీ పాలన కోసం, ప్రశ్నించే గొంతులను నిరంకుశంగా అణచివేస్తుందని ఆయన ఆవేదన చెందారు. నాలుగు లేబర్ కోడ్లతోటి అన్ని వర్గాల శ్రామిక ప్రజల హక్కులను కాలరాచి కార్పొరేట్ శక్తులకు సేవ చేయటానికి ఉపయోగపడతాయి అన్నారు. అంబానీ ఆదానీలా కోసం ఏమి చేయడానికైనా సిద్ధపడ్డ కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టుటకు ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను అన్ని వర్గాల ప్రజలు కొనసాగించి, కేంద్ర ప్రభుత్వానికి తగు బుద్ధి చెప్పాలని ఆయన సూచించినారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు ఎరసాని అంజయ్య, మల్లెపాక దుర్గయ్య, మల్లెపాక సత్తయ్య, మల్లెపాక గణేష్, మల్లెపాక శ్రీరాములు, నారాల ఎల్లయ్య, మల్లెపాక సుధాకర్, ఇరుగు శంకర్, చిత్తలూరి కర్రయ్య, నరాల వెంకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ప్రధాని బాబు జగవన్ రామ్ వర్ధంతి



నేరేడుచర్ల,జులై 6 (నిజం చెపుతాం న్యూస్ ): అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త స్వతంత్ర సమరయోధుడు దళిత బహుజనుల కోసం అవిశ్యాంత్రా కృషిచేసి దేశానికి విశేష సేవలందించిన భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ (39 ) వ, వర్ధంతి సందర్భంగా అహా మహనీయునికి ఆదివారం నాడు పట్టణంలో ఘన నివాళులర్పించడం జరిగింది.నేరేడుచర్ల మండల కేంద్రంలో చౌరస్తా దగ్గర వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. నేరేడుచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య , మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యడవల్లి అరుణ్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద బిక్షం , నేరేడుచర్ల పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇంజమూరి శ్రీకాంత్ , మండల ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కే మండల ఎమ్మార్పీఎస్ నాయకులు వడ్లమూడి ఉపేందర్ , మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, ఎమ్మార్పీస్ ఉపాధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య , మండల ప్రధాన కార్యదర్శి మిడతపల్లి శ్రీను , ఎల్ శ్రీను, పి మధు, ఎన్ శంకర్, కే శ్రీను, అశోక్,శ్రీరాములు పాల్గొన్నారు.

# పెంపుడు శునకాలకు( కుక్కలు) టీకాలు వేయించాలి

**- పశువైద్యశాల సహాయ సంచాలకులు కందుల సత్యనారాయణ.**



నేరేడుచర్ల, జూలై 6 (నిజం చెపుతాం న్యూస్) : గృహాల్లో పెంచుకునే పెంపుడు శునకాలకు తప్పని సరిగా టీకాలు వేయించాలని నేరేడుచర్ల పశు వైద్యశాల సహాయ సంచాలకులు కందుల సత్యనారాయణ అన్నారు. ప్రపంచ జూనాసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకోని నేరేడుచర్ల పశు వైద్యశాలలో పెంపుడు శునకాలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువుల నుంచి మనుషులకు సోకే వ్యాధుల్లో ఒక్కటైన రేబీస్ ప్రమాదకరమైనదని తెలిపారు. ఈవ్యాధి సోకకుండ 3నెలలు పైబడిన అన్ని జాతి శునకాలకు ముందు జాగ్రత్తగా అంటీ రేబీష్ టీకాలు వేయించాలని సూచించారు. ఈటీకాలను పశువైద్యశాలలో ఉచితంగా వేస్తున్నందున శునకాల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని శునకాలకు టీకాలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది యండి ఇస్మాయల్, శునకాల యజమానులు పాల్గొన్నారు.

# జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం




హుజూర్ నగర్ జులై 6 నిజం చెపుతాం న్యూస్ సిపిఐ ఆఫీస్ హనుమాన్ లింగయ్య భవన్లో సూర్యాపేట జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9వ తారీఖున దేశవ్యాప్తంగా జరిగేసార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారమునకు వచ్చిన తరువాత కార్మికుల పైన రైతుల పైన దాడి తీవ్రతరం చేసిందని నాలుగు నల్ల చట్టాలను ఆచరణలో పెట్టాలని చూస్తుందని కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కార్మిక వర్గానికి త్రీవ రామైన అన్యాయమునకు గురి చేస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పచెబుతున్నారని అలాగే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఇన్సూరెన్స్.లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం ఆపాలని ఈనెల తొమ్మిదో తారీఖు నాడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రంగాల కార్మికుల సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు సమావేశంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మారుడి శ్రీనివాసరెడ్డి ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రసాదు ఉపాధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ కోశాధికారి రాఘవరెడ్డి కార్యవర్గ సభ్యులు జక్కుల శ్రీనివాస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తమ్మిశెట్టి రవి.జక్కుల రమణ తురక అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# రామాలయంలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు...



నేరేడుచర్ల, జూలై 6 (నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల పట్టణం, మండలంలో రామాలయంలో తొలి ఏకాదశి పండుగ అత్యంత భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయ సద్దంగా జరుపుకున్నారు. పండుగలలో మొట్ట మొదటి పండుగ తొలి ఏకాదశి సందర్భంగా ఆలయాలన్నీ ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. నేరేడుచర్లలోని శ్రీకోదండ రామాయలంలో ఆలయ పూజారి ఆమంచి ఉపేంద్ర శరమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగమాధవరావు, ప్రదాన కర్యదర్శి రాచకొండ రాంమోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, సభ్యులు మురారిశెట్టి రమేశ్, ఉప్పల కృఫాకర్, గోళ్ళ సుధాకర్, నిమ్మగడ్డ సుబ్బారావు, చింతగుంట శ్రీనివాస్, జెట్టి వెంకన్న, నటరాజ్, భరత్, శేఖర్, అశోక్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

**- యల్క సోమయ్య గౌడ్.**




హుజూర్ నగర్ జులై 6 నిజం చెపుతాం న్యూస్ ప్రస్తుతం అమలవుతున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే లేబర్ కోడ్ లను ఉపసంహరించడం ద్వారా మాత్రమే కార్మికులకు పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్యం, పర్యావరణ అంశాలకు రక్షణ ఉంటుందని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. ఆదివారం హుజూర్నగర్ పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో షేక్ నాగుల్ మీరా అధ్యక్షతన నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో సోమయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో జూన్ 30న సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి కెమికల్ పరిశ్రమలో జరిగిన పేలుడు ప్రమాదం దేశంలోనే దిగ్భ్రాంతిని కలిగించిన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటివరకు అధికారుల లెక్కల ప్రకారం 40 మంది మృతి చెందినట్లు సమాచారం, మరో 33 మంది కార్మికులు వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృత్యువుతో పోరాడుతున్నారని, వీరిలో అత్యధికులు బతుకు తెరువు కోసం బీహార్ పశ్చిమ బెంగాల్ ఒరిస్సా జార ఒడ్ మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మికులేనని మరణించిన కార్మికులకు కోటి రూపాయలు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం క్షతగాత్రులకు 50 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని 1979 వలస కార్మికుల చట్టం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు దేశంలో అనేక పరిశ్రమల్లో జరుగుతున్న కార్మికులు చితికి పోతున్న ఇంకా యాజమాన్యానికి కొమ్ముకాసే ఈ లేబర్ కోడ్ లని అమలు చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ మొండివైఖరిని వ్యతిరేకించాలని, కార్మిక చట్టాల పరిరక్షణకై కార్మిక, కర్షక, ఉద్యోగులు, ప్రజలు, ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి కొమర రాజు కోశాధికారి కంచుపాటి రాంబాబు నందిపాటి సైదులు, కర్నే నాగయ్య పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ నాగులు మీరా కడియం మల్లేష్ కొండమీద నాగరాజు గిరి తదితరులు పాల్గొన్నారు

# నేరేడుచర్ల లయన్స్ క్లబ్ 25 నూతన కమిటీ ప్రమాణస్వీకారం మహెూత్సవం

**- ముఖ్యఅతిథిగా మల్టిపుల్ జిఎస్టీ కో ఆర్డినేటర్ అమరేందర్ రెడ్డి.**



నేరేడుచర్ల, జూలై 6(నిజం చెపుతాం న్యూస్) : ప్రపంచ వ్యాప్తంగా 47 వేల క్లబ్బులతో 1.40లక్షల సభ్యత్తాలతో లయన్స్ క్లబ్ సేవలందిస్తుందని లయన్స్ క్లబ్మల్టిపుల్ జీఎస్టీ కో ఆర్డినేటర్ గోలి అమరేందర్ రెడ్డి తెలిపారు ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని రాచకొండ సీతారామనర్సయ్య టౌన్ హాల్ లో లయన్స్ క్లబ్ 25వ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. లయన్స్ క్లబ్ సభ్యత్వంలో భారతదేశం –అమెరికా దేశానికి మించి అగ్రగామిగా నిలించదన్నారు. సేవ ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్. యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావులతో పాటు ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఒకటి, రెండవ డిస్ట్రిక్ట్ గవర్నర్లు కెవి ప్రసాద్, సతీష్ కుమార్, రీజియన్ చైర్మన్ కొండ సంతోష్, కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, జోన్ చైర్మన్ లక్ష్మారెడ్డి, సుందరి నాగయ్య, కొణతం సీతారాం రెడ్డి,బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, యడవల్లి సత్యనారాయణ రెడ్డి, సుంకరి క్రాంతికుమర్, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, కొణతం ఆదిరెడ్డి, అంజయ్య, మోహన్రావు, రమేష్ బాబు, నవీన్ లయన్స్ క్లబ్ కమిటీసభ్యులు పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన్ పల్లి నూతన ఎఫ్ఆర్ఓ గా భాధ్యతలు స్వీకరించిన శ్రీధరచారి



జన్నారం,జులై 06,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇంధన్ పల్లి రేంజ్ లో కొత్తగా నియమితులైన ఎఫ్ఆర్ఓ శ్రీధరచారి ఈరోజు విధుల్లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల నరికివేత,అటవీ భూముల ఆక్రమణ మరియు అడవులను సంరక్షించడంలో ముందుంటానన్నారు.అడవులలోని వన్యప్రాణులను వేటగాళ్ళ బారి నుండి కాపాడి,వాటి ఆవాసాలను పరిరక్షించడంలో తమవంతు కృషిచేస్తామన్నారు.అటవీ ఉత్పత్తులను సేకరించే స్థానిక ప్రజలకు,అడవిని ఎలా సంరక్షించాలో అవగాహన కల్పిస్తానన్నారు.నూతన ఎఫ్ఆర్ఓ కు కార్యాలయ అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను అడ్డుకుంటాం...



### - తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొలకపురి శ్రీకాంత్ గౌడ్

నాగారం జూలై 06. నిజం చెపుతాం నాగారం మండల కేంద్రంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మొగలగాని అనిల్ కుమార్ గౌడ్ ఆదివారం విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో తాటి చెట్ల పైనుండి పడి మరణించిన గీతా కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందవలసిన 5లక్షల ఎక్స్గ్రేషియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఒక నెల రోజుల్లో పెండింగ్ గౌడ కులస్తుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి వరకు అందివ్వడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈనెల 14 తేదీన తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి హాజరవుతున్న సీఎం రేవంత్ రెడ్డిని గీతా కార్మికులందరం కలిసి అడ్డుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంతుల సత్తయ్య గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు పులుసు హుస్సేన్ గౌడ్, పులుసు శివగౌడ్, జలగం సాయి గౌడ్, అనంతుల సోమేష్ గౌడ్, జక్కి అనిల్ గౌడ్, లింగాల మహేష్ గౌడ్, నాతి లక్ష్మయ్యగౌడ్ మరియు మండల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు

# చిలకానగర్ మెయిన్ రోడ్డులో రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 9వ శాఖ ప్రారంభం






### - ముఖ్య అతిథులుగా వేమిరెడ్డి నరసింహారెడ్డి టి సుధీర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జూలై 6( నిజం చెపుతాం)ఉప్పల్ నియోజకవర్గంలోని చిలకానగర్ ప్రాంతంలో 9వ శాఖ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ శాఖను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బ్యాంకు చైర్మన్ వేమిరెడ్డి నరసింహారెడ్డి వైస్ చైర్మన్ టి. సుధీర్ రెడ్డి%ఎ% ముఖ్యఅతిథులుగా హాజరై శాఖను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రజలకు చేరువగా, నమ్మకంగా సేవలందించే లక్ష్యంతో పని చేస్తోంది. గత కొన్నేళ్లుగా విశ్వసనీయంగా బ్యాంకింగ్ సేవలు అందిస్తూ, ఖాతాదారుల నమ్మకాన్ని గెలుచుకుంది. ఇప్పుడు హైదరాబాద్ నగరం చిలకనగర్ (హేమనగర్) లో 9వ శాఖగా ప్రారంభమవుతోంది," అని తెలిపారు. చిలకానగర్ పరిసర ప్రాంత ప్రజలకు ఈ బ్యాంకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని హోమ్ లోన్, గోల్డ్ లోన్, పర్సనల్ లోన్, వాహన రుణాలు, విద్యా రుణాలు, ముద్రా రుణాలు తదితర విభిన్న రకాల రుణ సదుపాయాలను బ్యాంకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. బ్యాంకింగ్ సేవల విస్తరణతో పాటు, ప్రామాణికత, పారదర్శకతను పాటిస్తూ, ఖాతాదారుల అభివృద్ధికి తోడ్పడతామని నిర్వాహకులు తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం..

### - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి,జులై 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోని ఆదర్శ్ నగర్ మెయిన్ రోడ్డు వద్ద మొహర్రం పండుగను పురస్కరించుకుని కుల మతాలకు అతీతంగా అందరికీ షేర్బత్ పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం మాట్లాడుతూ.. హిందూ ముస్లింల మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే పండుగ మొహర్రం అని అన్నారు. ఈ పవిత్ర దినం అందరికీ సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముసలయ్య, దస్తగిరి, రమేష్, జగదీశ్, ఖాజా, గండయ్య, రాములు, అబ్దుల్ ఘని, వెంకటేష్, సత్య, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# హరిహర వీరమల్లు చిత్రాన్ని వెంటనే నిలిపివేయాలి







### - బిసి ఐక్యవేదిక లో తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డా.వై. శివ ముదిరాజ్

సోమాజిగూడ జూలై 6(నిజాం చెప్తాం): బహుజనుల చరిత్రను తక్కువ చేసి చూపుతూ ప్రజావీరుడు పండుగసాయన్న పాత్రను వక్రీకరించేలా చూపే 'హరిహర వీరమల్లు' చిత్రాన్ని తక్షణమే నిలిపివేయాలని బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డా.వై. శివ ముదిరాజ్ డిమాండ్ చేశారు. పండుగ సాయన్న చరిత్రను హరిహర వీరమల్లు చిత్రంలో వక్రీకరించే ప్రయత్నాన్ని తాము ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ .. పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' అనే చిత్రం చరిత్రలో లేనిదని, కల్పితమైనదని పేర్కొన్నారు. కేవలం మీ డబ్బుల కోసం, వినోదం కోసం ఇందులో పండుగ సాయన్న పాత్రను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా చిత్రాన్ని రూపొందించారని తెలిపారు. వెంటనే పండుగసాయన్నను వక్రీకరించిన పాత్రను ఈ చిత్రం నుండి తొలగించాలని, చిత్ర బృందం బహుజనులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై తెలుగు రాష్ట్రాల మంత్రులను కలుస్తామని, హైకోర్టులో కేసు ఫైల్ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. హరిహర వీరమల్లు విడుదలైతే బహుజనుల అత్మగౌరవాన్ని నాశనం చేయాలనే కుట్రగా భావించి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో ప్రొఫెసర్ పెబ్బేట మల్లికార్జున్, బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోటగిరి సాయన్న, యుగేందర్, హెఎసియు, యు విద్యార్థి నేతలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మహిళ మృతి...

హుజూర్నగర్ మండలం జులై 6 ఆదివారం నిజం చెపుతాం న్యూస్హుజూర్నగర్ మండలం గోపాలపురం గ్రామానికి చెందిన నవనీత రోజువారి కూలీ మృతి చెందినది రోజు మాదిరిగా ఈరోజు కూడా ఉదయం పూట లేవగానే రెడీ అయి స్లాబు వర్కర్ పనికి పోయే నవనీత మఠంపల్లి లో ఒక ఇంటి స్లాబ్ కి పోయినారు పనులు ముగించుకొని తిరిగి ప్రయాణ మార్గమధ్యలో రఘునాధపాలెం శివారులో రామస్వామి కుంట దగ్గర ట్రాక్టర్ మీద కూర్చున్న నవనీత ట్రాక్టర్ పై నుండి జారి రోడ్డు మీద పడింది దగ్గర్లో ఉన్న హాస్పటల్ తీసుకోగా అప్పటికే మరణించింది అని వైద్యులు చెప్పినారు



# పేదలకు ఇస్తామన్న నెలకు 2500 రూ.ల హామీ ఏమయ్యిందో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి..

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య..



షాద్ నగర్ జులై 6 (నిజం చెపుతాం)బీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రంగారెడ్డి మహాసభలు ముగిశాయని రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5, 6 తేదీలలో రంగారెడ్డి 9వ జిల్లా మహాసభలు షాద్ నగర్ పటణంలోని పెన్షనర్స్ భవనంలో జిల్లా అధ్యక్షులు అంజయ్య అధ్యక్షతన జరిగాయని తెలిపారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మికులకు సంబంధించి పలు తీర్మానాలు ప్రవేశపెట్టి మహాసభ ఏకగ్రీవ ఆమోదం పొందిందని ఈ తీర్మానాలపై భవిష్యత్తు ఉద్యమాలు పోరాటాలు నిర్వహించాల్సిన బాధ్యత రంగారెడ్డి జిల్లా సమితి పై ఉందని ఆయన తెలిపారు. వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను ఆయన తీవ్రంగా ఎండగట్టారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తామన్న నెలకు 2500 నేటికీ ఇవ్వడంలేదని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే 2500 పేదల అకౌంట్ లో వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహాసభ నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నిక చేసింది 25 కౌన్సిల్ 13 కార్యవర్గం 9 మంది ఆఫీస్ బేరర్స్ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని అధ్యక్షులుగా జే అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుద్ధుల జంగయ్య ను మహాసభ తిరిగి అవకాశం ఇస్తూ కార్యనిర్వాక అధ్యక్షులుగా శివాల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా పాలమాకుల జంగయ్య, శ్రీశైలం యాదవ్, జిల్లెల్ల వెంకటేష్, సహాయ కార్యదర్శిలుగా రమేష్ యాదవ్, స్వరూప జిల్లా కోశాధికారిగా ఎం కృష్ణ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. రంగారెడ్డి జిల్లాలో లో వ్యవసాయ కార్మికులు పేదల పక్షాన ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహించి సంఘాన్ని విస్తృతపరచాలని ఆయన నూతన నాయకత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం రాములు కే రాజు నాయక్ లింగమయ్య సి యాదయ్య సిబి చంద్రయ్య బాలకృష్ణయ్య యశోద యాదమ్మ తదితరులతోపాటు జిల్లావ్యాప్తంగా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండలానికి పూర్తిస్థాయి అధికారులను నియమించారా?



మాడ్గుల జులై 06 (నిజం చెపుతాం):మాడ్గుల మండలానికి గత కొన్ని యేండ్లుగా కొన్ని ప్రభుత్వ కీలక శాఖలలో పూర్తిస్థాయి అధికారులు లేక మండల ప్రజలు నాన తంటాలు పడుతున్నారు. మండలంలో ప్రధానమైన పోస్టు మండల అభివృద్ధి అధికారి ఇక్కడ గతంలో మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించిన పారుకు హుస్సేన్ బదిలీ అనంతరం ఇక్కడికి వచ్చిన మండల అభివృద్ధి అధికారులు చుట్టపు చూపుగా తప్ప అంకితభావంతో పనిచేసే అధికారులు రాకపోవడంతో వారి బదిలీ అనంతరం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపిఓ వేజన్నకు మండల అభివృద్ధి ఇన్ చార్జ్ అధికారిగా బాధ్యతలు కట్టబెట్టి నెలలు గడుస్తున్న పూర్తిస్థాయి మండల అభివృద్ధి అధికారిని నియమించడంలో ప్రజా ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో వివిధ పనుల నిమిత్తం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చే ప్రజలు తమ బాధలు తీరక ఇబ్బందులు ఎదుర్కొంటూ పూర్తిస్థాయి అధికారిని నియమించాలని ప్రజా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మండలంలో గత కొన్ని యేండ్ల నుండి మండల విద్యాధికారి లేక ప్రభుత్వ పాఠశాలల పనితీరును పర్యవేక్షించే నాదు డే కరువయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు,మండల ప్రజలు యేండ్ల తరబడి అధికారంలో ఉన్న ఆయా ప్రభుత్వాలను సామాన్య విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకున్న పూర్తిస్థాయి అధికారిని ఈ మండలానికి నియమించకపోవడం కారణమేమిటో అని విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నామని చెప్పుకుంటున్నారే తప్ప ఈ మండల కేంద్రానికి పూర్తి స్థాయి వైద్య అధికారిని నియమించకపోవడం బాధాకరమని నిత్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు గుండెలు బాదుకోవడం బాధాకరమని మండల ప్రజలు అంటున్నారు. అదేవిధంగా వ్యవసాయానికి తోడుగా వ్యవసాయదారులు ఉపాధి కల్పించుకొనే పాడి పశువుల పెంపకం,గొర్రెల, మేకల పెంపకం,కోళ్ల పరిశ్రమలపై ఆధారపడి జీవనోపాధి పొందే సన్న,చిన్న కారు రైతులు మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాలలో వైద్య అధికారి లేక తల్లడిల్లుతున్నారని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. మహిళలను అన్ని రంగాలలో రాణించేందుకు ప్రజా ప్రభుత్వం పెద్దపిటా వేస్తున్నామని పదేపదే చెప్పుకోవడం తప్ప మహిళా సంఘాల బాగోగులను చూసే ఏపీఎం ను యేండ్ల తరబడి నియమించకపోవడంవిడ్డూరంగా ఉందని మహిళా సంఘాలు లోలోపల కృంగిపోవడం బాధాకరమని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏదేమైనాప్పటికీ మండలంలో కీలకమైన పోస్టులలో ఇన్ చార్జ్ అధికారుల స్థానంలో రెగ్యులర్ అధికారులను నియమించి ప్రజా ప్రభుత్వం పాలనలో మండల ప్రజల బాధలు తీర్చాలని ప్రజలు అంటున్నారు.

# ప్రజా చైతన్యం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం





సోమాజిగూడ, జూలై 6(నిజాంచెప్తాం): ప్రజా చైతన్యం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఈ రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశంలో జరిగింది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొల్లెద్దు.శంకర్ మాట్లాడుతూ.. ఆర్థిక సమానత, సామాజిక న్యాయం, 50% మహిళలకూ రాజ్యాధికారం, ఇదే మా నినాదం అని తెలిపారు. సమాజహితమే మన పార్టీ సంకల్పం. సర్వజన సౌఖ్యమే మన పార్టీ లక్ష్యం. అన్ని ప్రాంతాల అభివృద్దే పార్టీ ధ్యేయం. కుల మత ప్రాంత, లింగ భేదాలు లేకుండా, చిన్న - పెద్ద, ధనిక - పేద అనే తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలకూ ఒనగూడే అభివృద్ధి, సంక్షేమమే తన ఉపిరిగా "ప్రజా చైతన్యం పార్టీ" నమ్ముతుంది. అటువంటి నమ్మకాన్ని సాకారం చేసే దిశగా... దృఢసంకల్పంతో ప్రస్థానం వైపు సాగడానికి... అడుగులు వేసుకుంటూ మన ముందుకు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లెద్దు. శంకర్ అద్యక్షులు, సూర్యప్రకాశ్ సెక్రెటరీ, భాస్కర చారి అడ్వైసర్, రాజేష్, రామయ్య, జైపాల్,వెంకన్న, శంకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ కి ఘన నివాళులు !!



జన్నారం,జులై 06,(నిజం చెపుతాం ప్రతినిధి) జన్నారం మండల కేంద్రంలోని టి ఎం ఎచ్ డి మాదిగ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. నేడు బాబూ జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత,మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండుకూరి రాజు,టి ఎం ఎచ్ డి జిల్లా నాయకులు లింగంపెల్లి రాజలింగం ,టి ఎం ఎచ్ డి ఖానాపూర్ ఇంచార్జి కె ప్రశాంత్,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉపసర్పంచ్ జంగం రవి, మండల సీనియర్ నాయకులు దుమల్ల ఎల్లయ్య, ప్రచార కార్యదర్శి ముల్కల రమేష్,జిలకర హరీష్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ హుజూర్ నగర్ పట్టణ పార్టీ కార్యాలయంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

హుజూర్ నగర్ జులై 6 నిజం చెపుతాం న్యూస్ బీజేపీ హుజూర్ నగర్ పట్టణ పార్టీ కార్యాలయం నందు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పట్టణ అధ్యక్షుడు లికొండ హరీష్ గౌడ్ ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న కోల్‌కత్తాలో జన్మించారు దేశంలో ఒకే జెండా, ఒకే ప్రధాని,ఒకే రాజ్యాంగం" ఉండాలని కోరుకున్న మహనీయుడు, జాతీయవాది, జాతీయ ఐక్యతకు, దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహానేత, విద్యావేత్త, రాజనీతిజ్ఞుడు మరియు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు అని కొనియాడారు... శ్యామా ప్రసాద్ ముఖర్జీలి ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలు అర్పించారని, నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో ఆర్టికల్ 370 రద్దుచేసి వారి ఆశయాలను సాధించగలిగామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర



కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, ఉపాధ్యక్షుడు విజయ్, కార్యదర్శి హరీష్, పులి నరసింహారావు, జగన్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాతొలి ఏకాదశి వేడుకలు...

హుజూర్ నగర్ జులై 6 నిజం చెపుతాం న్యూస్ తొలి ఏకాదశి అనగా శ్రీమహావిష్ణువు యోగా నిద్రలోకి వెళ్లడం ఆ రోజున తొలి ఏకాదశి అంటారు అప్పటినుండి చాతుర మాస దీక్షలు ప్రారంభమవుతాయి మరలా స్వామివారు కార్తీక శుగ్న ఏకాదశి రోజున యోగానిద్ర నుండి మేల్కొంటారు ఆరోజు నుండి ఉత్తరాయం వెళ్లిపోయి దక్షిణాయ మొదలవుతుంది అందుకే ఈ పండుగ తొలి పండుగ ఇక్కడ నుండి శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతం వినాయక చమితి దసరా పండుగలు మొదలవుతాయి అందుకే తొలి ఏకాదశి నుండి పండుగలు మొదలవుతాయి ఈ పండుగ సందర్భంగా స్వయంభు శ్రీ పడగ రాయి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆలయమునందు అన్నదానం నిర్వహించారు దాత ఓ అజ్ఞాత భక్తుడు ఆలయ అభివృద్ధికి గాదశివారెడ్డి .వెల్లటూరు వాస్తవ 50వేల రూపాయలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామివారి ఆలయానికి విరాళ అందజేయటం తొలి ఏకాదశి రోజు న తొలి వ్యక్తిగా 50 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం అది నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ తొలి ఏకాదశి నుండి పండుగలు మొదలవుతాయి కాబట్టి భక్తులు అమ్మవార్లను స్వామివారిని దర్శించుకోవాలని అమ్మవారు స్వామివారిని ఒకే దగ్గర ఉన్న




మహా పుణ్యక్షేత్రం స్వయంభు శ్రీ పడగరాయి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి మీయొక్క మ్రొక్కు బడులు కోరికలు తీర్చుకొని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ సాయ సహకారం అందించాలనివారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి కోటేశ్వరరావు గురునాథం తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు గ్రామ కమిటీ ఎన్నిక

మేళ్లచెరువు మండలం జులై 6 నిజం చెపుతాం న్యూస్ మేళ్లచెరువు మండలం కప్పలకుంట తండ గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం అనుసంధాలతో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ గ్రామ కమిటీకి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ కమిటీ ఎన్నుకోవడం జరిగినది మండలఅధ్యక్షులుగా లకావత్ బాలు నాయక్ మండల ప్రధాన కార్యదర్శిగా డి శ్రీను మండల ఉపాధ్యక్షులుగా ఎస్కే అస్సాం మండల కోశాధికారిగా జి రాము అలాగే కప్పలకుంట గ్రామ శాఖ అధ్యక్షులుగా బి నాగు ఉపాధ్యక్షులుగా జి నరసింహ ప్రధాన కార్యదర్శిగా బి దాసు కోశాధికారిగా జి శ్రీ నాయక్ గ్రామ కమిటీ నెంబర్లు బి నాగరాజు సోములు బాబు చిలకమ్మ బాబురావు సిరి సైదా గ్రామం గ్రామ కార్మికులు అందరూ కలిసి ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగినది





# దిగొచ్చిన ఆర్టీసీ యాజమాన్యం...

**- బీఆర్ఎస్ సోషల్ మీడియా వార్తపై దిగొచ్చిన ఆర్టీసీలి**
**- ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు 50 ఉన్న టికెట్ ను తగ్గిస్తూ 40 చేసిన వైనం**
**- ప్రయాణికులకు తగ్గిన భారం**
**- ప్రశ్నించిన సోషల్ మీడియా నాయకుడు మజర్ కి అభినందనలు తెలిసిన ప్రయాణికులు**



తలమడుగు జులై 06( నిజం చెపుతాం బోథ్ నియోజకవర్గ ప్రతినిధి ) : ఆదిలాబాద్ నుంచి గుడిహత్నూర్ వరకు ఆర్టీసీ ఏకంగా 20 రూపాయలు పెంచి ప్రయాణికుల వద్ద 50 రూపాయలు వసూలు చేయడాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ ఖండిస్తూ ఈనెల 3వ తేదీ గురువారం మీడియా ముందు మహాలక్ష్మి టికెట్ మగవారి దగ్గర వసూలు అనే శీర్షికతో ప్రశ్నించగా అనేక మంది ప్రయాణికులు ప్రశ్నించడాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మీడియా నాయకులు మజర్ చేసిన ప్రకటనకు దిగొచ్చిన ఆర్టీసీ నేడు 50 రూపాయలు ఉన్న టికెట్లను 10 తగ్గించి 40 రూపాయలు చేసింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మాట్లాడుతూ ప్రజల కోసం ఎల్లప్పుడూ ప్రశ్నిస్తామని ప్రజలను ఇబ్బందులు పెడితే సహించమని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేసేంత వరకు వదిలిపెట్టబోమని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇష్టం వచ్చిన రీతిలో చార్జీలు పెంచడం అమయకులపై భారాన్ని మోపడం మానుకోవలన్నారు.

# శ్రీనగర్ కాలనీలో డ్రైనేజీ దుర్వాసన పట్టించుకోని మున్సిపల్ అధికారులు

హుజూర్ నగర్ జూలై 05 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ లోని స్థానిక శ్రీనగర్ కాలనీ చాణిక్య ఓల్డ్ హాస్టల్ కి తూర్పు పక్కన ఉన్న బజారు లో బండారు వెంకటేశ్వర్లు అనే చావుకారి తన గృహంలో వాడుకున్న బాత్రూంలో వాడిన మురికి డ్రైనేజీ నీరు మొత్తం పదిమంది నడిచే పవిత్రమైన బాటైనటువంటి వీధిలో ఈ మురికి నీరు ప్రవహించడంతో స్థానిక మున్సిపల్ వార్డు అధికారులు పట్టించుకోకపోవడంతో అటు మురికి నీరులో దోమలు ఈగలు వర్షాలు పడినప్పుడు అతి భయంకరమైన దుర్వాసన వెదజల్లుతూ అతి దుర్వాసనను పీల్చిన ప్రజలు వ్యాధుల పాలై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ ఉన్నారని పిల్లలు తట్టుకోలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతూ ఉన్నారని ముందు ముందు దీనిపై చర్యలు తీసుకున్నట్లయితే ఇంకా ఈ జబ్బులు రేపు వర్షాకాలంలో ఇంకా సీజన్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ఇట్టి డ్రైనేజ్ వాటర్ ని డ్రైనేజీ కాలువ నిర్మాణం చేసి ఇది డ్రైనేజీ వాటర్ రోడ్డు మీదికి రాకుండా అతి డ్రైనేజీ నీళ్లపై



ప్రతిరోజు మున్సిపల్ సిబ్బంది తగిన మోతాదు బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత స్థానిక మున్సిపల్ అధికారులపై ఉన్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

# అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తాం...

**- సవారి బంగ్లా షెడ్డు ను ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి**

తలమడుగు జులై 06( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండలంలో బోథ్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ సహాకారంతో మండలానికి అత్యధిక నిధులు మంజూరుచెయ్యడం జరిగిందని మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి తెలిపారు ఆదివారం దహెగామ గగ్రామం లో ఎస్డిఎఫ్ నిధుల నుండి మంజూరైన 7 లక్షల రూపాయలతో నిర్మించిన సవారి బంగ్లా షెడ్ ను మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ప్రారంభించరు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు తలమడుగు మండలంలో 12 గ్రామాలలో సవారి బంగ్లా షెడ్లను నిర్మించడం జరిగింది అని మిగతా సవారి బంగ్లా షెడ్లను కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మిస్తామని హామీ ఇచ్చారు ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్ మండల యూత్ అధ్యక్షులు చెన్నల సాయికిరణ్ నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి మాజీ ఎంపిటిసి లక్ష్మణ్ కాంతారావు సచిన్ ఉడుగు రాకేష్ రావుల నారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులెవరు ఆందోళన చెందవద్దు యధావిధిగా యూరియా అమ్మకాలు

**- ఆందోళనకు కారకులైన డీలర్లపై కఠిన చర్యలు...**
**- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి....**

కోదాడ, జులై 06( నిజం చెపుతాం)జిల్లాలో వానకాలం రైతులు సాగు చేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని డీలర్లు యధావిధిగా యూరియా అమ్మకాలు జరుపుతారని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలో ఫెర్టిలైజర్ అసోసియేషన్ నాయకులు, వ్యవసాయ అధికారులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు ఫెర్టిలైజర్ షాపు యజమానులు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారని నేటి నుండి యధావిధిగా యూరియా అమ్మకాలు జరుగుతాయన్నారు. రైతులు ఇప్పుడే వరి సాగు, విత్తనాలు వేస్తున్నారని యూరియా వేసే సమయం రాలేదని ముందస్తుగా యూరియాను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈ సీజన్లో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు రైతులకు సకాలంలో అందించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదేవిధంగా యూరియా అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు రైతులు ఆందోళన చెందెందుకు కారకులైన వారిపై,యూరియాను బ్లాక్ చేసిన అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఫెర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్



నాయకులు మాట్లాడుతూ ఒక్క యూరియా బస్తా అమ్మితే 30 రూపాయలు లాస్ వస్తున్నందున తాము యూరియా సరఫరా చేసే కంపెనీల పై ఒత్తిడి తెచ్చేందుకే తమ అసోసియేషన్ నాయకులు అంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశామని రైతులను కానీ ప్రభుత్వాన్ని కానీ ఇబ్బంది పెట్టే ఆలోచన తమకు లేదన్నారు. తాము తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నామన్నారు. నేటి నుంచి యధావిధిగా యూరియా అమ్మకాలు కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో ఏవోలు రజని, రాజు, ఫెర్టిలైజర్ డీలర్స్ ఉపాధ్యక్షులు జూలకంటి రామిరెడ్డి, డీలర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్‌ల పంపిణి...






**- కల్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్ ల పంపిణి**
**- పీరిలను ఎత్తుకున్న ఎమ్మెల్యే**

తలమడుగు జులై 06( నిజం చెపుతాం ప్రతినిధి ): పేదింటి బిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మీ అని అన్నారు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు ఆదివారం తలమడుగు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి ఆయా గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు కళ్యాణ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ ఏం చేసిన ఏం ప్రారంభించిన అది ఒక చరిత్ర అని రాష్ట్ర ప్రజల క్షేమం సుఖ శాంతులను కోరే ఏకైక నాయకులు కెసిఆర్ అని అన్నారు పేద ప్రజల కష్టాలు తెలిసిన కెసిఆర్ ఒక పేదింటి బిడ్డగా ఆలోచించి కల్యాణ లక్ష్మి అనే గొప్ప పథకాన్ని ప్రజలకు అందించడం జరిగింది అని తెలిపారు అలాగే మండలంలోని దేవపూర్ గ్రామానికి చెందిన మందుల సరవ్వతి 20000 వేల రూపాయలు మరియు మోక్తీయార్ అలీ 18500 వేల రూపాయలు లచంపుర్ గ్రామానికి చెందిన దొంపల్లి లతేష్ 9000 వేల రూపాయలు గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు అనంతరం మండల కేంద్రం లోని మొహారం పండగ పురస్కరించుకొని హుస్సేన్ హుస్సేన్ దేవస్థానాన్ని దర్శించుకొని స్థానికుల కోరిక మేరకు పీరిలను ఎత్తుకొని నృత్యాలు చేశారుఇది చూసిన స్థానికులు హర్షం వ్యక్తం చేశారు అలాగే రాష్ట్ర లోనే ప్రసిద్ధి గాంచిన రూయ్యడీ హుస్సేన్ హుస్సేన్ దేవస్థానాన్ని దర్శించుకున్నరు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హుస్సేన్ హుస్సేన్ గార్ల ఆశీర్వాదంతో కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలని మొక్కుకున్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటేష్ మెట్టె కిరణ్ కుమార్ యువ నాయకులు పిడుగు అభిరామ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కేదారిశ్వర్ రెడ్డి నిట్యాడీ గంగాధర్ ఎమర్వో రాజ్ మోహన్ ఎంపీడీఓ శేఖర్ రవికాంత్ సునీత రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో సిమెంట్ ఫ్యాక్టరీల లో ప్రచారం

మఠంపల్లి మండలం జులై 6 నిజం చెపుతాం న్యూస్ మఠంపల్లి మండలంలో వివిధ సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వివిధ సిమెంట్ పరిశ్రమలు కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించిన సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్ యూనియన్ వట్టెపు సైదులు సిఐటి మండల కన్వీనర్ సయ్యద్ రమ్య ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ కార్మికులు జోష్ మహమ్మద్ సక్రు నాయక్ చందు నాయుడు బాలశౌరి తదితరులు పాల్గొని సమ్మె కార్యక్రమను జయప్రదం చేయాలని కోరినారు



# అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలి

తలమడుగు జులై 06( నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండలము లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సహకార అధికారి మోహన్ సందర్శించారు రుణమాఫీ ఖాతాలను ఫర్టిలైజర్స్ స్టాక్స్ ను పరిశీలించి తగు చూచనలు చేసినారు ఎరువుల విషయం లో రైతులు ఆందోళన వద్దని రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు పలు రికార్డులను లైసెన్స్ బిల్ బుక్ లను రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు రైతులకు ఎరువులు పి.ఓ.యస్ మిషన్ ద్వారానే అమ్మకం జరపాలన్నారు ఎరువుల నిలువలను పరిశీలించి అన్ని రకాల ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచలని ఎరువుల విక్రయం విషయం లో సంఘాలు నియమనిబంధనలు పాటించాలని రైతులకు ఎరువుల విషయం లో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని రుణాలను సకాలం లో చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అలాగే ఋణ



మాఫీ అయిన రైతులకు తొందరలోనే మళ్ళీ రుణాలు అందజేయవలెనని సీఈఓ శ్రీనివాస్ కు తెలిపారు వీరి వెంట జిల్లా సూపరిడెంట్ ఆత్మరం సిబ్బంది సత్యనారాయణ ఉన్నారు

# నేటి నుండి చాతరమాస్య వ్రత యజ్ఞం

కేశంపేట జూలై 06(నిజం చెపుతాం) కేశంపేట మండల కేంద్రంలోని శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నందు వైభవంగా ప్రారంభమైన చాతుర్మాస్యజ్ఞం. ఆషాడ శుద్ధ ఏకాదశి మొదలు కార్తిక శుద్ధ ద్వాదశి వరకు నిర్విరామంగా (నాలుగు నెలలు) నిర్వహిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విశ్వనాథం, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, తలసాని వెంకట్ రెడ్డి, దేవస్థానం కమిటీ చైర్మన్ మఠం చంద్రశేఖర్, ఎడమ విజయ రెడ్డి, తలసాని ప్రభాకర్ రెడ్డి, జూలపల్లి అనసూయమ్మ, తలసాని బాల్ రెడ్డి, ఇరువెంటి రాఘవేందర్, కుక్కల నరసింహ, మాజీ ఎంపిటిసి యాదయ్య, కడియాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సబ్జీమండి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ 51 వ వార్షిక బోనాల మహోత్సవం.

శేరిలింగంపల్లి, జులై 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శ్రీశ్రీశ్రీ జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు గత 51 సంవత్సరాలుగా సబ్జీమండి గంగపుత్ర సంఘం మరియు గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు ఈ సంవత్సరం 51 వ వార్షిక బోనాల వేడుకలను పురస్కరించుకొని ఘనంగా అమ్మవారికి తొట్టెలా మరియు బోనం సమర్పించారు న్యూ గంగానగర్లోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం నుండి అమ్మవారికి భారీ తొట్టెల ప్రారంభమై సబ్జీమండి లోని మాత మహంకాళి దేవాలయం చేరుకుని అక్కడినుండి అమ్మవారికి బోనం మరియు తొట్టెల భారీ ఊరేగింపుగా పోతరాజుల విన్యాసాలు మరియు ప్రత్యేక వేషధారణలతో అసంఖ్యాక భక్తజన సందోహాలతో శ్రీశ్రీశ్రీ గోల్కొండ ఎల్లమ్మ వారి ఆలయానికి చేరుకుని అమ్మవారికి తొట్టెలా మరియు బోనం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్ గారు ప్రధాన కార్యదర్శి ఆనందేశి వేణుబాబు శ్రీశ్రీశ్రీ జగదాంబికా గోల్కొండ ఎల్లమ్మ బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు కట్ట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి



మామిడి సురేష్ మంగలి పల్లి బాల నరసింహ ముఖ్య అతిధులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గంగపుత్ర గంగపుత్ర సంఘం ప్రణాధికారులు మరియు శ్రీ శ్రీ నల్ల పోచమ్మ మరియు మాత మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు

**- మధిర నియోజకవర్గంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు ,**

మధిర. జూలై 6, నిజం చెపుతాం ఎరుపాలెం, బోనకల్.చింతకానీ మండలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో స్వయంగా లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు.. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్, రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఇల్లుఅనేది ప్రతి మనిషి కల. ఆ కలను సాకారం చేయడమే ఇందిరమ్మ హౌసింగ్ పథక లక్ష్యం. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి, గృహ నిర్మాణానికి ఈ మంజూరు పత్రాలు అండగా ఉంటాయి. ఇదే చైతన్యంతో పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఇల్లు అందించాలన్నదే మా సంకల్పం. ప్రజల మద్దతుతో ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు



చేస్తాం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ %ౘ% కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 9వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.....

**- సిఐటియు టౌన్ కన్వీనర్ బండారు శరత్ బాబు**

భద్రాచలం జూలై 6,(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉ ద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు కోరారు. సిఐటియు పట్టణ కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి వైవి రామారావు అధ్యక్షత వహించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి బదులు 10 గంటల పని విధానం ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకు వచ్చిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని ఇటువంటి కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన కోరారు. జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని అన్నారు. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వి నర్సారెడ్డి



మాట్లాడుతూ ఇప్పటికే జూలై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం విస్తృతమైనటువంటి కార్యక్రమాలు ప్రచారం జరుగుతోందని జులై 9 వ తారీకు జరిగే ర్యాలీని ఉద్యోగులు కార్మికులు సంఘటిత అసంఘటిత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి, సిఐటియు నాయకులు పారేల్లి సంతోష్ కుమార్, కొలగాని రమేష్, నకరికంటి నాగరాజు, ఎస్ అజయ్ కుమార్ అప్పారి రాము, గుమ్మడి నాగరాజు, ఎస్ భూపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి

**- విద్యాశాఖ మంత్రిని నియమించాలి**

**-ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ**

భద్రాచలం జులై 6(నిజంచెపుతాంన్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ అలాగే బెస్ట్ అవైలబుల్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని స్థానిక భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం . వెంకట్ రావు,కి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ అధ్యక్షతన వినతి పత్రం ఇవ్వడం జరిగిందిభద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావురావు, సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూస్తానని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం అనంతర ఈసందర్భంగా యస్. భూపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి 8,158 కోట్ల రూపాయల పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్స్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల దగ్గర నుండి కాలేజ్ యాజమాన్యాలు బలవంతంగా ఫీజులు కట్టాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తూ పెండింగ్ ఫీజులను బలవంతపు వసూలు చేస్తున్నారని అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా



వ్యవహరిస్తుందని విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం మీద ఏమాత్రం ప్రేమ లేదని వారు అన్నారు. రాష్ట్రంలో 13 లక్షల మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్లాలంటే సర్టిఫికెట్ల కోసం కాలేజ్ చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కొన్ని కళాశాలలో ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రినీ నియమించటకపోవడం సిగ్గుచేటని అలాగే విద్యారంగంలో అనేక సమస్యలతో సతమతమవుతున్న రాష్ట్రప్రభుత్వంపట్టించుకోవడంలేదని విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్,చందు వర్ధన్, దేవ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు శూన్యం

**- ఏజెన్సీ భద్రాచలంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా స్కూల్ యూనిఫాం,టై ,బెల్టు అమ్మకాలు**

**- పిడి.ఎస్.యు.భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు దండుగుల రామ్ చరణ్**

భద్రాచలం జులై 6(నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంపట్టణంలో డివికె భవనంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో,పి.డి.ఎస్ యు.భద్రాచలం డివిజన్ అధ్యక్షులు దండగుల రామ్ చరణ్ పాల్గొనిమాట్లాడుతూ.కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి, అనుమతి లేని పాఠశాలలపైచర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విద్యాసంస్థల లో మౌలిక వసతులు కల్పించాలనిప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యాప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునేసాహసంచేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం,సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం,గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకునియమించుకోవడం లాంటిఅసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా



విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు.ప్రైవేట్, కార్పొ రేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ, నిబంధన లను ఉల్లంఘిస్తు అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్ల అనేక బ్రాంచీల పేరిటపుట్టుకొస్తున్నాయని అన్నారు.ఈ– అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, టై, షూ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు.కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# తాలిపేరు ప్రాజెక్టు కాలువ.. మరమ్మత్తు పనులు చేపట్టాలి.. బిఆర్ఎస్





చర్ల జూలై 6(నిజం చెపుతాం) మధ్యతరహా ప్రాజెక్టు తాలి పేరు ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల మరమ్మత్తు పనులు చేపట్టాలని టిఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టు అధికారులను డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆదివారం గుడి ఎడమ కాలువలను బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానెం రామకృష్ణ సాగి.శ్రీనివాసరాజు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఎడమ కాలవకు బోటు గుడెం దగ్గర రెండు చోట్ల గండి కొట్టింది. వర్షాకాలంలో బారి వర్షాలు ఉండడం చేత ప్రాజెక్టు లో నీటి విడుదల చేస్తే కిందకు వెళ్లే అవకాశం లేదని అన్నారు. దీని వలన రైతుల నష్టపోతారని అన్నారు.డిఇ. దీర్ఘకాలికగా పని చేస్తు అవినీతికి అలవాటు పడి ప్రాజక్ట్ కాలువల ను పట్టించుకోక పోవడంతో అస్తవ్యస్తంగా తయారయ్యాయి ఆరోపించారు . రైతుల పట్ల, కాలవల పట్ల ద్వంద వైఖరి చూపిస్తున్న డిఇ. ని వెంటనే బదిలీ చేయాలని వారు డిమాండ్ చేశారు. డిఇ. వెంటనే కుడి ఎడమ కాలువల గండ్లలను పరిశీలించి మరమ్మత్తులు చేయించాలని, అన్నారు ప్రాంతంలో ఉన్న రైతులకి నీరు సకాలంలో అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఈ సమస్య పరిష్కారానికి వారం రోజులలో చర్యలు తీసుకొని ఎడల బిఆర్ పార్టీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు .అధికారుల నిర్లక్ష్యం అవినీతి వలన ఈ ప్రాంత రైతులు నష్ట పోతున్నారని మండిపడ్డారు కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, నాతాని రాము, మాజీ ఎంపీటీసీ చంటి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంబతిని రాము, మండల యూత్ అధ్యక్షులు అంబోజి సతీష్, నాయకులు తడికల బుల్లి అబ్బాయి,సిద్ది.సంతోష్, మాజీ సర్పంచ్ కమల. రైతులు పాల్గొన్నారు.



# గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి)కి అమ్మవారికి నాల్గవ పూజ...







**- బారులు తీరిన భక్తులు...**
**- బోనాలను సమర్పించిన మహిళలు...**
**- ప్రశాంతమైన వాతావరణంలో బోనాలు ఉత్సవాలను జరుపుకోవాలి రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్రావు...**

గండిపేట్ జూలై 6 (నిజం చెపుతాం): చారిత్రాత్మకమైన గోల్కొండ కోట శ్రీ జగదాంబికా మహంకాళి (ఎల్లమ్మ తల్లి) కి అంగరంగ వైభవంగా నాల్గవ పూజ నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. కాగా బోనాలు సమర్పించేందుకు కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు. డప్పు వైద్యాలతో... పోతురాజుల విన్యాసాలతో... శివసత్తుల పూనకంతో... యువత కేరింతతో... గోల్కొండ ప్రాంతమంతా శ్రీ జగదాంబికా మహంకాళి (ఎల్లమ్మ తల్లి) కి జై అంటూ దద్దరిల్లింది. పాతబస్తీ ప్రాంతం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా అమ్మవారికి భారీ తోటల ఊరేగింపుల తో వచ్చి అమ్మవారికి తొట్టెలను సమర్పించారు.

**లంగర్ హౌస్ లో బోనాల జాతర స్వాగత వేదిక...**

బోనాల ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పిలుపునిచ్చారు. బోనాల జాతరలో భాగంగా లంగర్ హౌస్ లో బీజేవైఎం, స్థానిక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వాగత వేదిక వద్దకు వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల జాతర తెలంగాణ రాష్ట్రంలో గోల్కొండ కోట లో ప్రారంభమై నెల రోజులపాటు అమ్మవారికి తొమ్మిది పూజలను చేస్తారని ఈ జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ జాతరలో చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్, ఇంద్రసేనారెడ్డి, పూర్ణచంద్రరావు, గోల్కొండ, లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు గంపల సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : బోలగాని జయరాములు



ఆలేరు జూలై 6 (నిజం చెపుతాం) కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలంటూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ. ఇక్బాల్ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా హాజరైన గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు గారు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయి. నాలుగు లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మారుస్తున్నారు. బ్రిటిష్ కాలం నాటి బానిస వ్యవస్థను మళ్ళీ మోడి ప్రభుత్వం తీసుకురావాలనుకుంటోందని తీవ్రంగా విమర్శించారు. అలాగే కార్మికులు తమ హక్కుల సాధన కోసం సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని కూడా కొత్త చట్టాలు కష్టతరం చేస్తున్నాయని తెలిపారు. 8 గంటల పని విధానాన్ని పక్కనబెట్టి,కార్మికుల పనిగంటలు పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని,ఇది కార్మిక శక్తిపై తీవ్రమైన దాడి అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న హమాలీలు,వ్యవసాయ కార్మికులు,చేతి వృత్తిదారులు,గీత కార్మికులు అందరూ జూలై 9న జరగబోయే దేశవ్యాప్తంగా సమ్మెలో పాల్గొనాలని తమ శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలు కార్మిక సంఘాల నాయకులు సీఐటియు జిల్లా నాయకులు మోరీగాడి రమేష్,ఏఐటీయూసీ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్,గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు దూపటి వెంకటేష్,ఐఎన్టీయూసీ జిల్లా నాయకులు ఆలేటి అనిల్,ఐఎఫ్టీయూకు చెందిన కెమిడి ఉప్పలయ్య,పంగ రవి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పౌలు,సీఐటియు మండల కన్వీనర్ సంఘీ రాజు,రైతు సంఘం నాయకులు సూదగాని సత్య రాజయ్య,పిక్క గణేష్,ప్రీమియర్ కంపెనీ సీఐటియు అధ్యక్షుడు చెక్క రమేష్,రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు వద్దేమాన్ బాలరాజు,గీత సంఘం నాయకులు నల్ల మాస తులసయ్య,సీఐటియు నాయకులు చెక్క పరశురాములు,డివైఎఫ్ఐ నాయకులు చెన్న రాజేష్,గొడుగు దాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సుక్క స్వామి నేతుత్వంలో సన్మానం

సంస్థాన్ నారాయణపురం,జులై06,(నిజం చెబుతాం): తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయలేని విధంగా ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు చేయూత 2024%-%2025 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం,ద్వితీయ స్థానం,తృతీయ స్థానం,సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం నగదు బహుమతి ప్రతిభ పురస్కారతలను ప్రధానం చేశారు. ఈ నేపథ్యంలో సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేలు గ్రామం ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించినటువంటి ఇరుగుదిడ్ల సౌమ్య,మొదటి బహుమతిగా 15000/-రూపాయలు,ద్వితీయ బహుమతి, గంగాదేవి పవన్ కుమార్ 10000/- రూపాయలు,ఎల్లంకి అనుదీప్ కి 7500/-మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి మునుగోడు నియోజకవర్గం లోని విద్యార్థిని విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని,విద్యార్థుల భవిష్యత్తుకు ఫౌండేషన్ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి,తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోలి శ్రీనివాసులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.



# కార్మిక వాడలలో సమ్మె ప్రచారాన్ని నిర్వహించాలి

భద్రాచలం జులై 6(నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఈనెల తొమ్మిదో తారీఖున దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మె యొక్క ప్రచారాన్ని ప్రతి కార్మిక వాడలో విస్తృతంగా నిర్వహించాలని ప్రతి కార్మిక కుటుంబం సార్వత్రిక సమ్మెలో భాగస్వాములు అయ్యేలా ఆయా సంఘాల నాయకులు కృషి చేయాలని శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అనుకోజు మధుసూదనాచారి అప్పారి రాము లు కోరారు. ఆదివారం పట్టణంలోని కార్పెంటర్స్ నివాస ప్రాంతాలకు యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వెళ్లి కార్పెంటర్స్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సమ్మె యొక్క ప్రాధాన్యతను వారు వివరించారు. ఈ సందర్భంగా అప్పారి రాము మధుసూదనాచారి లు మాట్లాడుతూ ఈ సమ్మె జీతాల కోసమో బత్యాల కోసమో కాదని కార్మికుల జీవితాలు నిలబెట్టుకో ఉండేందుకు హక్కులను కాపాడుకునేందుకు నిర్వహిస్తున్న సమ్మె అని అన్నారు. కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో రేవంత్ సర్కార్ కూడా పాటిస్తుందని ఆరోపించారు. పక్క రాష్ట్రం పనిగట్టల సవరణ చట్టాన్ని అమలుపరుస్తూ 12 గంటల పని విధానాన్ని కొనసాగిస్తుందని తెలంగాణ ప్రభుత్వం కూడా ఇకపై పది గంటల పని విధానాన్ని కొనసాగిస్తామని స్వయాన ముఖ్యమంత్రి తెలపటం కార్మికుల హక్కులను కాలరాయటమేనని అన్నారు. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో కుటుంబాలను వెల్లదీస్తున్న కార్మికులు పనిగంటలను పెంచితే వారి ఆరోగ్య పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కార్మికుల హక్కుల కాలరాసేందుకే చట్టాల స్థానంలో కోడ్లను తీసుకొస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో 9వ తారీఖున జరిగే సార్వత్రిక సమ్మె అత్యంత ప్రాధాన్యతతో కూడుకుందని ప్రతి కార్పెంటర్ తన కుటుంబ సభ్యులతో కలిసి సమ్మెలో పాల్గొనటమే కాకుండా పట్టణంలో జరిగే మహా ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాట్ల శ్రీనివాసరావు బుద్ధోజు శ్రీను అధ్యక్షులు నరసింహ చారి ఇలా సత్యనారాయణ అనుకోజు శివ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన అక్షర మెడికల్ జనరల్ స్టోర్స్ ప్రారంభించిన రాసాల వీర కుమార్





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో : జులై 06(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో రాసాల వీరకుమార్ ఆధ్వర్యంలో నూతన అక్షర మెడికల్ జనరల్ స్టోర్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మెడికల్ ఏజెన్సీలో పనిచేసిన అపార అనుభవం కలిగి ఉన్నాను కాబట్టి మా గ్రామ ప్రజలకు సరైన సమయంలో మందులనే అందుబాటులో పెట్టి వారి ఆరోగ్య రక్షగా సమయానికి మందులు అందించాలనే ఉద్దేశంతో మా గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ఉన్న ముత్తిరెడ్డిగూడెం, గంగసాని పెల్లి, తిమ్మాపూర్, దాతర పెల్లి గ్రామాల ప్రజలకు కూడా వారి ఆరోగ్య సమస్యలకు అందుబాటులో మందులు అందే విధంగా ఈ అక్షర మెడికల్ జనరల్ స్టోర్స్ ను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాసాల వెంకటేశం,రాసాల శ్రీశైలం,మచ్చ వెంకటయ్య,నరాల వెంకటస్వామి,మచ్చ విష్ణు,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మచ్చ నవీన్ కుమార్,రాసాల వెంకటేశం,రాసాల భాగ్యరాజు,రాసాల గంగరాజు నరాల వీరయ్య,ఎర్ర వెంకటేశం,రాసాల బాల మల్లయ్య,చిక్క పాండు,పంతులు నరాల వీరయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆద్వార్యంలో ఉచిత హెల్త్ చెకప్:

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై6, (నిజం చెపుతాం) ఆదివారం రోజున నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ హామీద్, సయ్యద్ అక్బర్, అపోలో డయాగ్నొస్టిక్ సిరిసిల్ల గారి ఆధ్వర్యంలో సిరిసిల్ల టౌన్ బివై నగర్ జండా వద్ద ఫ్రీగా మెడికల్ హెల్త్ చెకప్ అనగా షుగర్ లేదా కొలెస్ట్రాల్ ఉచితంగా చెక్ అప్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దాసరి వెంకటేశం, సయ్యద్ అక్బర్, సత్యనారాయణ, పేరాల రవి, దూస కనకయ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, మామిడాల రమణ, కమిటీ సభ్యులు దాదాపు 50మంది ప్రజలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వానికి దివ్యాంగులు ఋణపడి ఉంటాం కమతం వెంకటేష్

ఆదోని జూలై 06 (నిజం న్యూస్ ) గత శుక్రవారం విజయవాడ ప్రెస్ క్లబ్ లో కూటమి ప్రభుత్వానికి ధన్యవాదా సభను రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దివ్యాంగులు ఘనంగా ఏర్పాటు చేశారు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఐటీ మంత్రి లోకేష్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ సభలోడీఈఎఫ్ రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ ను ఘనంగా సన్మానించడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా కమతం వెంకటేష్ మాట్లాడుతూ దివ్యాంగులకు 3000 నుంచి 6000 రూపాయలు పెన్షన్ పెంచి పడక మీద ఉన్న దివ్యాంగులకు 10000 15000 రూపాయలు పెన్షన్లు పెంచి ఇంట బయట గౌరవప్రదంగా బ్రతకడానికి అవకాశం కల్పించారు అలాగే విశాఖపట్నంలో 20 ఎకరాలలో 200 కోట్లతో దివ్యాంగుల ప్రాంగణం ఏర్పాటు చేస్తున్నారని అన్నారు దివ్యాంగులకు ఇంటి స్థలాలతో పాటు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అలాగే ఉద్యోగ అవకాశాలు ఉపాధి రంగాల్లో బ్యాంకు రుణాలు కల్పించాలని కూటమి ప్రభుత్వానికి తెలియ చేశారుఅలాగే ఈనెల 22న ఎమ్మిగనూరు లో వెంకటేశ్వర కళ్యాణ మండపం డిఈఎఫ్ దివ్యాంగుల సాధికారత ఫోరం ఆవిర్భావ సభ ఉంటుందని ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్నటువంటి దివ్యాంగులు వివిధ అన్ని రాజకీయ పార్టీ నాయకులు దివ్యాంగులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు



# ప్రజలతో మార్నింగ్ వాక్‌లో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆలేరు జూలై 6 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో శనివారం నాడు ఉదయం 6:00 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులతో ముఖాముఖీ మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించి,లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతిని సమీక్షించారు. అలాగే ఆలేరు పట్టణంలో నిర్మాణంలో ఉన్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను కూడా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బీ. శ్రీనివాస్,హౌసింగ్ ఏఈ పి. జ్యోతి,వార్డు ఆఫీసర్లు,మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ. ఏజాస్,జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమెరికాలో తెలంగాణ పోలీస్ కు గోల్డ్ మెడల్..




**- హైద్రాబాద్ డీజీపీ ఆఫీస్ లో హెడ్ కానిస్టేబుల్ గా కృష్ణారావు విధులు**
**- కృష్ణా రావు వనపర్తి జిల్లా బుద్దారం గ్రామానికి చెందిన వ్యక్తి**
**- రాష్ట్ర,జిల్లా స్థాయి చరిత్రలో పోలీస్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం గొప్ప విషయం**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 06 (నిజం చెపుతాం)అమెరికాలోని అల్బామాలో జరుగుతున్న వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ లో తెలంగాణ పోలీస్ సత్తా చాటారు..వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన పసుపుల కృష్ణా రావు హైద్రాబాద్ డీజీపీ ఆఫీస్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు..ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ స్పోర్ట్స్ విభాగం తరపున అమెరికాలో ఇండోర్ రోయింగ్ గేమ్ లో గోల్డ్ మెడల్ సాధించారు.. ఈ గేమ్ లో 80 దేశాల నుంచి దాదాపు 8500 మంది పాల్గొన్నారు.. 50 ప్లస్ విభాగంలో మన దేశం నుండి ఇండోర్ రోయింగ్ గేమ్ లో పసుపుల కృష్ణారావు గోల్డ్ మెడల్ ఘనత సాధించడం పట్ల దేశానికి, రాష్ట్రానికి,జిల్లాకు,గ్రామానికి గర్వకారణమన్నారు..తన సొంత గ్రామమైన బుద్దారం గ్రామస్థులు అతనికి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు....ఇలాంటివి మరెన్నో సాధించి ఉద్యోగ వృత్తికి,రాష్ట్రానికి మంచి పేరు తేవాలని, అంచెలంచెలుగా ఎదగాలని గ్రామస్థులు కోరారు.

# నేడు ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలకు పర్యటన...

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 06 (నిజం చెపుతాం) ఉదయం 10 గంటలకు రూ. 3.50 కోట్లతో నిర్మించే (యుఆర్ఎస్) అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. (స్థలం రాజపేట గ్రామ శివారు అనూస్ పాఠశాల ఎదురుగా కొత్తకోట రూట్ ),ఉదయం 11 గంటలకు వనపర్తి పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో 40 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే మైంటెనెన్స్ పనులను ప్రారంభిస్తారు.12 గంటలకు గోపాల్పేట మండలం బుద్ధారం గండిలోని ఎం జె పి గురుకుల పాఠశాలలో రూ. 13.50 లక్షలతో నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 1:00 గంటలకు నాగపూర్ గ్రామంలో రూ. 22 లక్షల (పిఎసిఎస్ నిధుల నుంచి) నిర్మించిన సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభిస్తారు.5. మధ్యాహ్నం 1 :30 గంటలకు రేవల్లి మండల కేంద్రంలో రూ. 38 లక్షల వ్యయంతో నిర్మించిన (పిఎసిఎస్ నిధులు) సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్, పిఎసిఎస్ కార్యాలయ భవనంను ప్రారంభిస్తారు.కావున ఇట్టి కార్యక్రమాలకు వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వైస్ చైర్మన్ లు, జిల్లా గ్రంథాలయాల అధ్యక్షులు, పిసిసి సభ్యులు,ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ పట్టణ కౌన్సిలర్లు, ఆయా మండలాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా సంఘం సభ్యురాలు, ఎన్ ఎస్ యు ఐ సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.

# ఘనంగా ఏకలవ్యుడి జయంతి ఉత్సవాలు..

**- రాష్ట్ర ఎరుకల ఏకలవ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతాడి రాములన్న ఆధ్వర్యంలో**
**- కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు అంగిడి మల్లేష్..**
**- ముఖ్య అతిథులు పటాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ**

హైద్రాబాద్ నిజాంపేట్ జూలై 06 (నిజం చెపుతాం)ఆదివారం రోజు నిజాంపేట్ లోని తెలంగాణ రాష్ట్ర ఎరుకల ఏకలవ్య సంఘం ఆత్మగౌరవ భవనంలో తెలంగాణ ఎరుకల ఏకలవ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతాడి రాములన్న, ఆధ్వర్యంలో ఏకలవ్యుడు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పటాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ హాజరై ఏకలవ్యుడు



విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మండల్ ఎరుకల ఏకలవ్య సంఘం అధ్యక్షులు అంగిడి మల్లేష్,ప్రధాన కార్యదర్శి దేవర రమేష్, మరియు కమిటీ సభ్యులు ఎం అంజయ్య, కె.నాగరాజు, ఆర్ మహేందర్, దేవర నర్సింగ్,ఎం.



నరసింహులు,రాగిరి కేశవులు జగదిరిగుట్ట ప్రెసిడెంట్,మరియు దుండిగల్ మండల్ అడ్వైజర్ డి శ్యాం రావు, ప్రధాన కార్యదర్శి ఏ.బాలేష్, మహిళా అధ్యక్షురాలు శ్యామల,జై ఏకలవ్య జై జై ఏకలవ్య ఎరుకల ఐక్యత వర్ధిల్లాలి.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల( నిజంచెపుతాం)ఆదివారం ఉండవల్లిలో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నివాసంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేవేగేశన నరేంద్ర వర్మ రాజు మర్యాద పూర్వకంగా వారితో భేటీ అయ్యారు ఈ సందర్బంగా నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గురుంచి ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ వివరించారు,సంవత్సర పాలనలో బాపట్ల నియోజకవర్గంలో ఇప్పుడు వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్య మంత్రి కి నరేంద్ర వర్మ తెలియచేశారు. అదే విధంగా రాబోయే రోజుల్లో బాపట్ల నియోజకవర్గంలో ఉన్న సమస్యలు మరియు రాబోయే రోజుల్లో వివిధ శాఖల వారీగా చెప్పట్టే రూ. 97,18,00,000/- ల అభివృద్ధి కార్యక్రమాల మీద సిద్ధం చేసిన ప్రణీలికలను మరియు ప్రతిపాదానలను ముఖ్యమంత్రి గారికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారు అందచేశారు. ఈ సందర్బంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇటీవలే %్రా%4 లో భాగంగా బాపట్ల పట్టణం లోని బెతని కాలినిలో నివాసం ఉంటున్న చిన్నారులు సందీప్, హేమ శ్రీ లను నరేంద్ర వర్మ గారు దత్తత తీసుకున్న విషయం ని ప్రస్థావించి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# గవర్నర్ చేతుల మీదుగా మెడికల్ ఎక్సెలెన్సీ అవార్డు 2025 ప్రధానం

**- రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమిరెడ్డి**

హైదరాబాద్ జులై 06 (నిజం చెపుతాం)ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్స్ దినోత్సవ వేడుకలు సంస్కృతి కమ్యూనిటీ హాల్, రాజ్ భవన్, సోమాజిగూడ, హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. మన రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు శ్రీ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై, వీరితో పాటు హైదరాబాద్ జిల్లా శాఖ కలెక్టర్ హరి చందన దాసరి ఐఏఎస్, గవర్నర్ సెక్రటరీ పల్లవి, గవర్నర్ జాయింట్ సెక్రెటరీ భవాని ప్రసాద్, రెడ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ట్రెజరర్ ఓఎస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరాములు, జాతీయ రెడ్ క్రాస్ సొసైటీ బోర్డు మెంబర్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ విజయ భాస్కర్ డాక్టర్ కీర్తన తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గవర్నర్ మాట్లాడుతూ సమాజానికి వైద్యులు అందించే సేవలను గుర్తించడానికి వారిని గౌరవించడానికి వారు కృషిని స్మరించడానికి ఒక ప్రత్యేకమైన వేదికనందించే రోజే జాతీయ వైద్యుల దినోత్సవం ఆయన తెలిపారు. ఈ వైద్య వృత్తి కు అధ్యుడు డాక్టర్ బిదాన్ చంద్రరాయ్, ప్రజలకు వైద్యం చాలా ముఖ్యమని, అందరికీ ఉచిత వైద్యం అందాలని బలం గా ఆకాంక్షిం ఆచరణ లో పెట్టారని తెలిపారు. దీంతో పాటు వైద్య రంగాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు, ఆయన చేసిన సేవకు గుర్తింపుగా 1961లో భారతరత్న పురస్కారం కూడా అందుకున్నారు. అంతటి సేవా దృక్పథాన్ని గుర్తు చేసుకోవడం



వైద్యరంగానే మరింత బలవృతం చేయడం వంటి లక్ష్యాలతో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటారని మరొకసారి తెలిపారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ కరోనా కష్టకాలంలో కరొనా బాధితులకు మాస్కులు, ఆహార పాకెట్లు మరియు కోవిడ్ హెల్ప్ లైన్ ద్వారా సమాచారం సేకరించి వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా మందులు, ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు మరియు ఆక్సిజన్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ ప్రాంగణంలో బ్లడ్ సెంటర్ నిర్మాణం మరియు ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి తద్వారా ఆపదలో ఉన్న వారికి రక్తదానం మరియు పేదలకు సరసమైన తక్కువ ధరలో జనరిక్ మందులను పంపిణీ చేయనున్నారు అని ప్రశంసించారు. కలెక్టర్ హరిచంద్ర మాట్లాడుతూ రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ పరిధిలో నిర్మించి తలపెట్టిన బ్లడ్ సెంటర్ మరియు ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలకు మీ సహాయ సహకారాలు కావాలని డాక్టర్ లు అందరినీ కోరారు,



చైర్మన్ భీమ్ రెడ్డి మాట్లాడుతూ వైద్యుడు లేని ఊరిలో జీవనదిలేని ప్రాంతంలో నివసించడం ఏ విధంగా సురక్షితం కాదో.... అలాగే వారు చేసిన సేవలను మనం గౌరవించడం మన ప్రాధమిక బాద్యత అని వారు చేసిన సేవలను గుర్తించి వారందరికీ అవార్డులు ఇవ్వడం చాలా గొప్ప విషయంగా మా జిల్లా శాఖ భావిస్తుందని, మాకు భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను హైదరాబాద్ జిల్లా నలుమూలల వ్యాపింపచేయుట కు మీ సహాయ సహకారాలు అవసరమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా వైస్ చైర్మన్ కె విజయ కుమారి, రెడ్ హైదరాబాద్ కార్య వర్గ సభ్యులు ఏవి రావు, వీరమని, సారా ప్రసన్న రాణి, రఘు, జై వీర్ సింగ్, అనురాధ, పుట్టా రామకృష్ణ, పి. ఆర్. ఒ రియాజుద్దీన్, యూత్ రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ మణిదీప్, డివిజన్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ వాలంటీర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సెలూన్లు, స్పా కేంద్రాలపై ఆకస్మిక దాడులు



కాకినాడ, జూలై 6 (నిజం ప్రతినిధి):కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, వారి ఆదేశాలతో కాకినాడ నగరంలో సెలూన్లు, స్పా కేంద్రాలలో ఆకస్మిక దాడులు.కాకినాడ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ మనీష్ దేవరాజ్ ఆధ్వర్యంలో కాకినాడ 1-టౌన్, 2- టౌన్, 3- టౌన్, పోర్ట్, సర్పవరం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని సెలూన్, స్పా కేంద్రాలపై ఏకకాలంలో దాడులు నిర్వహిస్తున్నారు.అనుమతి లేని స్పా సెంటర్ల లో చట్ట విరుద్ధ కార్యకలాపాలకు చెక్ పెట్టే విధంగా యజమాన్యంపై చర్యలు తీసుకుంటున్నారు.



# ఏర్వ సాయిప్రసాద్ యాదవ్‌ను పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 06 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో యువనాయకులు సాయిప్రసాద్ యాదవ్ వివిధ గ్రామాల నుండి 200మంది బి.జె.పి,కాంగ్రెస్ పార్టీల మరియు తన అనుచరులతో భారీ ర్యాలీతో పట్టణములో చింతల హనుమాన్ దేవాలయం నుండి గాంధీచౌక్,అంబేద్కర్ చౌరస్తా,రాజీవ్ చౌరస్తా,వివేకానంద చౌరస్తా,భగీరథ చౌరస్తా మీదుగా జిల్లా పార్టీ కార్యాలయం చేరుకొని నిరంజన్ రెడ్డికి శాలువ, బొకే ఇచ్చి పార్టీలో చేరారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సాయిప్రసాద్ కి యువకుల కేరింతలు,నినాదాల మధ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తాము కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోలేని దుస్థితి ఏర్పడ్డదని అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను హరిగోస పెడుతున్నారని ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రైతు భరోసా 15000ఇస్తామని ఎగ్గొటారు.ఆసరా పింఛన్లు 4000ఇస్తామని ఎగ్గొటారు.కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఎగ్గొటారు.మహిళలకు 2500ఇస్తామని ఎగ్గొటారు.ధాన్యంపై క్వింటాలుకు బోనస్ 500ఇస్తామని ఎగ్గొటారు అని ఎద్దేవా చేశారు.ఇందిరమ్మ ఇళ్లకు ఎన్నో ఆంక్షలు పెట్టీ ఎగ్గొట్టే పని



చేస్తున్నారని,మన హయాములో నియోజకవర్గంలో 3250డబల్ బెడ్ రూమ్స్ కట్టించామని నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించి బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించాలని అన్నారు.సాయిప్రసాద్ తోపాటు చేరిన నాయకులు,కార్యకర్తలను పార్టీ ఆదరిస్తుందని కష్టపడి పనిచేసేవారికి భవిష్యత్తు ఉంటుందని భరోసా కల్పించారు.సాయి ప్రసాద్ మాట్లాడుతూ నన్ను పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు అని నియోజక వర్గాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,బి.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని నమ్మి పార్టీలో చేరానని శక్తిమేరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,కురుమూర్తి యాదవ్,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు,నాయకులు మాధవ్ రెడ్డి,రవిప్రకాష్ రెడ్డి,దేగ.మహేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ పూర్ నరసింహ,సుదర్శన్ రెడ్డి,చిట్యాల.రాము, ఇమ్రాన్,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,కుమార్ యాదవ్,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్,సయ్యద్.జెమీల్,మునికుమార్,సేనాపతి,పి.సురేష్,నాగేంద్రం,సత్యం, హర్షవర్ధన్ రెడ్డి, వెంకటేష్, వెంకటేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ద్వారకా వేణుగోపాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి ఉత్సవాలు



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 6(నిజం న్యూస్). స్థానిక ద్వారక పేట శ్రీ ద్వారక వేణుగోపాల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మూల విరాట్ స్వామివారికి ఉదయమే పంచామృత అభిషేకం విశ్వక్షేన కళాశ పూజా అనంతరం 10 గంటలకు లక్ష పుష్పార్చన కార్యక్రమాధి హెూమ క్రతువు విశ్వ శాంతికై వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు, శ్రీధరాచార్యులు, ఆలయ కమిటీ పెద్దలు దాతలు మధ్య పూజాధికాలు ఘనంగా జరిగాయి, ఇట్టి వేడుకల్లో లక్ష్మీ అష్టోత్తర శ్రీ విష్ణు సహస్ర నామ పూజాదికలు నర్సంపేట వికాస తరంగిణి శాఖ సభ్యులు మహిళలు పారాయణం చేశారు, తొలి ఏకాదశి విశిష్ట తను శయన ఎక్కదశి అని విష్ణు మూర్తి యోగ నిద్ర లో కి వెలుతాడని ఇట్టి శుభ సమయం లో భక్తులు దీక్ష తీసుకొని భక్తితో ఉంటే శుభములు చేకూరూతాయాని చాత్రమాస ప్రారంభం అని శ్రీధరాచార్య పురోహితులు చెప్పారు, ఆనంతరం తీర్ధ ప్రసాద వితరనతో కార్యక్రమం సుసంపన్నమైనది..

## అంబులెన్స్ లోనే పురుడు పోసిన ఆపద్బాంధవులు..



ఏటూరునాగారం(ములుగు) జూలై6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: పురిటినొప్పులతో బాధపడుతూ దట్టమైన అడవిలో కనీసం రోడ్డు మార్గం కూడా లేని,వాగులు,దాటుకుని కారు చీకట్లో ఓపికతో వేసిన అడుగులు వారిని అంబులెన్స్ వచ్చి రక్షిస్తుంది అని.వివరాల్లోకి వెళితే ఏటూరునాగారం మండలం వీరాపురం గ్రామానికి సమీపంలోని దట్టమైన అడవిలో కోయగుంపు కు చెందిన సోలం భోజ్జె 26 సంవత్సరాల మొదటి కానుపు పురిటి నోప్పులు రావడంతో 108 కి కాల్ చేసి సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న 108 ఏటూరునాగారం సిబ్బంది ఈఎంటి శివలింగంప్రసాద్, పైలట్ కోటి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గర్భిణీ స్త్రీని రోడ్డు మార్గం వరకు తీసుకురావడానికి చేయూతనిచ్చారు.గర్భిణీ స్త్రీ ఆరోగ్య పరిస్తితిని పరిశీలించి మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో వీరాపురం ఊరి చివరిలో పురిటి నొప్పులు అధికం ఆవడం తో ఎంతో చాక చక్యంగా వ్యవరించిన ఈఎంటి శివలింగంప్రసాద్ సుఖ ప్రసవం చెయ్యగా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి ఆనంద భాష్పాలను రాల్చింది. అనంతరం తల్లి బిడ్డలకు కావాల్సిన మందులు అందించి,మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి విషయాన్ని వైద్యులకు వివరించి ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. బయట ప్రపంచానికి దూరంలో ఉన్న గొట్టికోయ కుటుంబానికి భారోసాగా నిలిచి సుఖ ప్రసవం చేసిన అంబులెన్స్ సిబ్బందికి గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి




జడ్చర్ల జులై6, (నిజం చెపుతాం) ఆదివారం భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో జాతీయ ఐక్యత మరియు దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహానేత, విద్యావేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు మరియు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది... ఈ కార్యక్రమంలో బిజెపి జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, రాష్ట్రకిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మురళీకృష్ణ, జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బుక్క నవీన్, బొట్టు శీను, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ

ఆదోని జూలై06 (నిజం న్యూస్) మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ లోకౌన్సిలర్ వెల్లాల లలితమ్మ చేతులమీదుగా పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమము నిర్వహించి ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి చేతులమీదుగా మహిళల ఆత్మగౌరవముకోసం సామూహిక మరుగుదొడ్ల సముదాయ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ నేను అమరావతి నగర్ వార్డులో ప్రజాస్వామ్య యుతంగా కౌన్సిలర్ గా గెలిచిన కూడా అప్పటి వైఎస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మరియు అమరావతి నగర్ లో ఉన్నటువంటి షాడో లీడర్ ఎర్రి స్వామి అనే వ్యక్తి నన్ను వార్డులోకి రాకుండా చేసి,వారి వ్యక్తిగత ప్రయోజనాలకోసం మమ్మల్ని అభివృద్ధి పనుల ప్రారంభానికి కూడా రానివ్వకపోవడతో ఈ వార్డు కౌన్సిలర్ గా గెలిచి మూడున్నర సంవత్సరాలు అయిన ఇంతవరకు ఒక్క అభివృద్ధి పనికి కూడా హాజరు కాలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.. కౌన్సిలర్ గా నా వార్డు ప్రజలకు అందుబాటులో లేనందుకు నా అమరావతి నగర్ 35వ వార్డు ప్రజలందరూ మన్నించాలని కౌన్సిలర్ లలితమ్మ వేడుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి నేను ఎమ్మెల్యే అయిన తరువాత ఆదోని నియోజకవర్గములో అభివృద్ధి పరుగులు పెడుతోందని, స్పష్టంగా చెప్పగలనని ఎమ్మెల్యే తెలిపారు.అమరావతినగర్ కాలనీలో నలభై రోజుల కిందట బిజెపి పార్టీలో చేరికల కార్యక్రమానికి వచ్చినప్పుడు మహిళలంతా కూడా మాకు అత్యవసరంగా మరుగుదొడ్ల సమస్య ఎక్కువగా ఉందని వెంటనే పరిష్కారం చూపాలని కోరడం జరిగిందని అందుకే మున్సిపల్ అధికారులతో మాట్లాడి మహిళలకు అవసరం అయిన సామూహిక మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని అలాగే నా నియోజకవర్గములో ఎవరికైనా సరే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేసుకుందామంటే కూడా మంజూరు చేయిస్తామని, నియోజకవర్గ ప్రజలందరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎమ్మెల్యే పార్థసారథి ప్రజలను కోరారు.ఈ



కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరమ్మ, వైస్ చైర్మన్ నరశింహులు, మున్సిపల్ ఇంజనీర్ చలపతిరెడ్డి, భువన చంద్రారెడ్డి, నాయకులు పరుశురాం , మహబూబ్ భాషా, నూర్జహాన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, మహమ్మద్,పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రజలు విశ్వాసానికి నిదర్శనం “సుపరిపాలన”

**- మంచి పాలన, ప్రతి ఇంటికి సంక్షేమమే చంద్రబాబు సంకల్పం**

**- కార్మిక శాఖ మంత్రి సుభాష్, కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే “పిల్లి’’**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జులై 6 :-ప్రతి గ్రామానికి మంచి పాలన, ప్రతి ఇంటికి సంక్షేమం తీసుకెళ్లాలన్నదే చంద్రబాబు సంకల్పమని, సుపరిపాలన కార్యక్రమం ప్రజల విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతుల ఆధ్వర్యంలో ఇంద్రపాలెం గ్రామంలో చేపట్టిన “సుపరిపాలన తొలి అడుగు” కార్యక్రమం లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి కార్మిక శాఖ మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై మంత్రి సుభాష్ ను హారతులతో , పూల మాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంచుతూ..ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ





సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్, కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి లు మాట్లాడుతూ “చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం మెరుగైన పరిపాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నారన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన “సూపర్ సిక్స్” పథకాలు రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గంలో విప్లవాత్మకంగా ఉంటాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి శాశ్వత భద్రత, అభివృద్ధి, ఉపాధి, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో పూర్తిస్థాయి మద్దతునిచ్చే విధంగా ఈ ఆరు పథకాలు రూపొందించబడినట్లు వివరించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా చంద్రబాబు ప్రతి కుటుంబ భద్రతకు ఒక శాశ్వత హామీ ఇస్తున్నారన్నారు.ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు,లోకేష్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు క్లస్టర్ కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశభక్తికి ప్రతిరూపం శ్యాంప్రసాద్ ముఖర్జీ....

మచిలీపట్నం, జూలై 6, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.భారత దేశం పరిరక్షణకు పాటుపడిన మహనీయుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని బిజెపి నాయకులు పేర్కొన్నారు.స్థానిక బిజెపి కార్యాలయంలో జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశభక్తికి ప్రతిరూపం శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు.దేశ స్వాతంత్ర్యం పోరాటంలో ముఖర్జీ పాత్రకు ప్రత్యేక స్థానం వుందనీ చెప్పారు.నెహ్రూ ప్రధానిగా వున్న మంత్రివర్గంలో శ్యాంప్రసాద్ పరిశ్రమల శాఖా మంత్రి గా పనిచేశారని అన్నారు.అయితే నెహ్రూ అవలంభిస్తున్న కొన్ని నిర్ణయాలను ముఖర్జీ వ్యతిరేకించారని తెలిపారు.అందులో 370 ఆర్టికల్ ప్రదానమైందని తెలిపారు.ఇది దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుందని వాదించేవారని గుర్తుచేసారు.నెహ్రూ మొండివైఖరి నచ్చక తన పదవికి రాజీనామా చేశారని చెప్పారు.అనంతరం దేశ రక్షణకు నడుం బిగించారు అని చెప్పారు.వక దేశంలో ఇద్దరు ప్రధానులు ఎలావుంటారని ప్రాణించేవారని అన్నారు. ఒకే దేశం ఒకే జెండా వుండాలని పోరాటం చేశారని తెలిపారు.ఆయన జనసంఘ్ ను స్థాపించి ప్రజా ఉద్యమాలు చేశారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పంతం గజేంద్ర,పుప్పాల రాము,నాగాలింగం అయోధ్య రామయ్య,ధూళిపాళ్ల శ్రీరామచంద్ర మూర్తి,తోట రంగనాథ్,రామకృష్ణ,వన్నెం దుర్గ,రాంబాబు,సతీష్,తదితరులు పాల్గొన్నారు.తొలుత శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఏటూరునాగారం లో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఘనంగా జయంతి వేడుకలు

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 6,(నిజం చెపుతాం) ఈరోజు ఏటూరునాగారం %దీభీ% మండల శాఖ మండల ప్రధాన కార్యదర్శి కర్నే సంపత్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఘనంగా జయంతి వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ హాజరై శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఫోటోకు పూలమాలయడం జరిగినది అనంతరం మాట్లాడుతూ...రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సహాయంతో ఆయన 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు.ప్రెసిడెన్సీ కళాశాల చదివాడు ఆయన1943 నుండి 1946 వరకు అఖిల భారతీయ హిందూ మహాసభ అధ్యక్షుడిగా కూడా ఉన్నాడు ముఖర్జీ 1951 అక్టోబర్ 21న ఢిల్లీలో భారతీయ జనసంఘ్‌ను స్థాపించి దాని మొదటి అధ్యక్షుడయ్యాడు 1952 ఎన్నికలలో భారతీయ జనసంఘ్ (%దీజీ%) భారత పార్లమెంటులో ముఖర్జీతో సహా మూడు సీట్లను గెలుచుకుంది.శ్యామ ప్రసాద్ ముఖర్జీ శ్యామాప్రసాద్ ముఖోపాధ్యాయడు 6 జూలై 1901 – 23 జూన్ 1901వ తేదీన రాజకీయవేత్త భారతీయ న్యాయవాది 23 జూన్ 23) విద్యావేత్త కార్మికుడు మరియు రాష్ట్ర మరియు జాతీయ ప్రభుత్వాలలో మంత్రి.బిజెపి మూలాలు 1951లో ఆధిపత్య జాతీయ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు ప్రతిస్పందనగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన జనసంఘ్ అని ప్రసిద్ధి చెందిన భారతీయ జనసంఘ్‌లో ఉన్నాయి బలిదాన్ దివస్ ఖండిత భారతదేశపు అఖండత్వం కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు స్వతంత్ర భారత రాజకీయాకాశంలో సిద్ధాంత రహిత ఉండేవారు శ్యాం ప్రకాష్ ముఖర్జీ ఆశయాలతో రాబోయే తెలంగాణ ఎన్నికల్లో బిజెపి పార్టీ కాషాయం జెండా ఎగరవేయడం కాయం అన్నారు అనంతరం మొక్కలు నాటడం జరిగినది ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి మాజీ మండల అధ్యక్షులు గాడిచర్ల



రాజశేఖర్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పలక గంగ యువ మోర్చా మండల అధ్యక్షులు పేయ్యల రాకేష్ మండల సీనియర్ నాయకులు ఎర్రల్ల ఎల్లయ్య మండల కార్యదర్శి పడిదల శీను మండల నాయకులు బోడ రాజు చల్పక బూత్ అధ్యక్షులు పడిదల సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ నేత కు ఆత్మీయ సత్కారం...

రామగుండం జూలై 6,నిజం న్యూస్.విశాఖ ఉక్కు కర్మాగారం లో విధులు నిర్వహించి,34 ఏళ్ల సుదీర్ఘ కాలం వివిధ హెూదాలలో పని చేసి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన జి. ఆనంద్ ను సీపీఐ రామగుండం నగర సమితి అభినందించింది . ఆదివారం గోదావరిఖని లో ఆనంద్ ను సీపీఐ సమితి నేతలు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా,సీపీఐ నగర సమితి కార్యదర్శి కె. కనక రాజు మాట్లాడుతూ... ఆనంద్ ఉద్యోగానికి పూర్వం గోదావరిఖని లో ఏ.ఐ.ఎస్ ఎఫ్ జిల్లా నేతగా ఎదిగారని ఆయన కొనియాడారు.సీపీఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ మాట్లాడుతూ... ఆనంద్ విద్యార్థి సమస్యల పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో పోరాడారని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమం లో సిపిఐ టి.రమేష్ కుమార్, వై.లెనిన్, శనిగరపు చంద్ర శేఖర్ పాల్గొన్నారు.



# మూడు నెలలుగా అందని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు

**- జీతాల కోసం ఎదురుచూపులు**
**- అప్పులు చేసి కుటుంబాలను పోషిస్తున్నం**
**- తక్షణమే రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క గారు చొరవ తీసుకొని జీతాలు చెల్లించాలని వేడుకుంటున్న ఉపాధి హామీ సిబ్బంది**



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 6,(నిజం చెపుతాం)ఏటూరునాగారం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందక తీవ్ర అవస్థలు పడుతున్నారు. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో పస్తులతో కాలం వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క చెప్తున్న మాటలకు, క్షేత్రస్థాయిలోని పరిస్థితులకు ఎక్కడా పొంతనలేదని, ఇందుకు తమ దుస్థితే నిదర్శనమని చెప్తున్నారు.ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందక తీవ్ర అవస్థలు పడుతున్నారు. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో పస్తులతో కాలం వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క చెప్తున్న మాటలకు, క్షేత్రస్థాయిలోని పరిస్థితులకు ఎక్కడా పొంతనలేదని, ఇందుకు తమ దుస్థితే నిదర్శనమని చెప్తున్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలతో పనులు చేయించడం, సకాలంలో వేతనాలు అందించడంలో సాంకేతిక, క్షేత్రస్థాయి సిబ్బంది విధులు నిర్వహిస్తారు. క్రమం తప్పకుండా కూలీలతో పనులు చేయిస్తూ కేంద్రం నుంచి వీలైనంత మేరకు నిధులు రప్పించడంలో ప్రధాన పాత్ర పోషిస్తారు. కానీ వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని చెప్తున్నారు.ఉపాధి కూలీలకు ఎంత ఎక్కువగా పనులు కల్పిస్తే అంత భారీ మొత్తంలో నిధులు విడుదలవుతాయి. కూలీలకు ఎక్కువ పనిదినాలు కల్పించే బాధ్యతలో ఫీల్డ్ అసిస్టెంట్లు కీలక భాగస్వాములు. వారికి నెలకు రూ.10 వేల వేతనం. ఉపాధి పనుల్లో హరితహారం, డంపింగ్ యార్డులు, నీటినిల్వ పనులు, పండ్లతోటల పెంపకం, నర్సరీల నిర్వహణ, చెరువుల్లో పూడికతీత వంటి పనులను పర్యవేక్షిస్తుంటారు. ఇంత చేస్తున్నా సకాలంలో వేతనాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ వేతనాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షులు పరికి ప్రసాద్ రమేష్ సాంబశివరావు యాదగిరి ముకుందరావు మోహన్ రావు రఘు వెంకటేష్ లు పాల్గొన్నారు

# ఘనంగా నూతన వారాహి ఏజెన్సీ ప్రారంభోత్సవం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 6(నిజం న్యూస్).నర్సంపేట పట్టణం మహబూబాబాద్ రోడ్‌లో నూతనంగా ప్రారంభమైన "వారాహి ఎన్‌బిరిచ్ వాటర్ ఏజెన్సీ" ప్రారంభోత్సవ కార్యక్రమం శుభవాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , ఏజెన్సీ ప్రారంభించిన కొంకిస విఘ్నేష్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో వ్యవసాయం, ఉపాధి, పారిశ్రామికత పట్ల ఆసక్తి పెరుగుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్తలు శ్రీరామ్ కిరణ్, చిలువేరు గౌతమ్, కొంకిస యశ్వంత్, కొంకిస ముఖేష్, గోస్కుల సందీప్, పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, ఉపాధ్యక్షుడు ఠాకూర్ విజయ్ సింగ్, వరంగంటి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూకాలమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించిన, కమ్మల విమల సత్యనారాయణ శర్మ దంపతులు



రామగుండం జూలై 6, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని,శ్రీ నూకాంబిక అమ్మవారి బోనాల పండుగను భారీ ఎత్తున కమ్మల విమల, సత్యనారాయణ శర్మ దంపతులు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కమ్మల విమల- సత్యనారాయణ దంపతులు మాట్లాడుతూ...ఆషాడ మాసం నూకాంబిక అమ్మవారికి అంతర్గాం మండలంలో నూతనంగా బోనాల పండుగను ప్రారంభించడం జరిగిందని,దీనిలో భాగంగానే కమ్మల విమల, సత్యనారాయణ శర్మ కుటుంబ సభ్యులు సమేతంగా నూకాంబిక అమ్మవారి ఆలయంలో..ఉదయం రుద్ర భిషేకం దుర్గ మాత హోమం,కుంకుమార్చన నిర్వహించడం జరిగింది.అనంతరం కమ్మల విమల- సత్యనారాయణ శర్మ వారి కుటుంబం నుండి, బోనాలు తీసుకొని చలువ పందిరి వద్దకు వెళ్లి అక్కడి నుండి గ్రామ ప్రజలు అందరూ,కూడా భారీ ఎత్తున బోనాలు ఎత్తుకొని నూకాంబిక అమ్మవారి ఆలయం వద్దకు ర్యాలీగా గ్రామంలోని కుటుంబ సభ్యులు అందరూ కూడా, భజనలతో డప్పు సప్పుల మధ్య కోలాటాలతో సందడిగా నూకాంబిక అమ్మవారి ఆలయం చేరుకొని,నూకాంబిక అమ్మవారికి బోనాలు సమర్పించుకొని అక్కడికి వచ్చిన భక్తులకు పులిహోర,సిరా ప్రసాదం,భోజనాలు వారి కుటుంబ సభ్యులు వారి సొంత ఖర్చులతో భక్తులకు పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమ్మల విమల-సత్యనారాయణ శర్మ వారి కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు,జనరల్ సెక్రెటరీ రాజేష్, రఘు,బొంతుఆనంద్,గిట్ల శంకర్ రెడ్డి,ఘంటసాల నాగరాజు,గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు...



ఏటూరునాగారం(ములుగు) జులై6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (07/07/2025) రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం వాజేడు మండలం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పర్యటన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్నినిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# వైభవంగా బీరన్న స్వామి బోనాల ఉత్సవాలు

**- ముఖ్య అతిథిగా హాజరై బోనం ఎత్తుకొని, డోలు వాయించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జులై 6: తొలి ఏకాదశి పర్వదినం పర్వదినాన గొల్ల కురుమలు తమ కులదైవమైన బీరన్న స్వామికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పిస్తారు. ఈరోజు ఆదివారం గణపురం మండలం గాంధీనగర్, భూపాలపల్లి పట్టణంలో జరిగిన బీరన్న స్వామి బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు పాల్గొన్నారు. గాంధీనగర్ గ్రామంలో ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు, కురుమలు శాలువాలు కప్పి పూల బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు. భూపాలపల్లిలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే డోలు వాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతీక బోనాలు అని అన్నారు. ఈ బోనాల పండుగను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలను బీరన్న స్వామి చల్లంగా చూడాలని ఎమ్మెల్యే వేడుకున్నారు.

# గదడ గణేష్ దంపతులు గండి మైసమ్మ దేవాలయంలో మొక్కులు తీర్చుకున్నారు



తొర్రూర్ జూలై 06(నిజం చెప్పుతాం) ఎఎస్ బి ఎన్ కేస్ ఆధ్వర్యంలో గదడ గణేష్ దంపతులు గండి మైసమ్మ దేవాలయం దగ్గర ఆ సంఘం అందరితో కలిసి ఎస్బిఎన్ కేసు సంఘ సభ్యులు అందరూ కలిసి ఆ దేవత దగ్గర ఘనంగా పండగ చేసుకోవడం జరిగింది. ఈ సభ్యులందరూ దేవత ముక్కు తీర్చుకోవడం జరిగింది. సంఘ సభ్యులు అందరూ కలిసి ఆ తల్లి ఘనంగా జాతరలో పాల్గొన్నారు. పాల్గొన్నారు.స్ బి ఎన్ కేస్ ఆధ్వర్యంలో గదడ గణేష్ దంపతులు సంఘ సభ్యులు గండి మైసమ్మ దేవాలయం దగ్గర ఆ సంఘం అందరు కలిసి గణేష్ మొక్కు కోసం అందరు కలిసి గండి మైసమ్మ దేవాలయంలో ఈ జాతరలో అందరు పాల్గొన్నారు. ఎస్బిఎన్ కేసు సంఘ సభ్యులు అందరూ కలిసి ఆ తల్లి దగ్గర మొక్కులు ఘనంగా పండగ చేసుకోవడం జరిగింది. ఈ సభ్యులందరూ దేవత ముక్కు తీర్చుకోవడం జరిగింది. సంఘ సభ్యులు అందరూ కలిసి ఆ తల్లి ఘనంగా జాతరలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యతోపాటు అన్ని సౌకర్యాలు..



రామగుండం జూలై 6, నిజం న్యూస్ రామగుండం మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్యతల్లిదండ్రులకు తెలియచేయునది ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కలవు.సన్న బియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనము, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు,రెండు జతల యూనిఫార్మ్ మరియు స్కాలర్షిప్స్ తో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో.. నాణ్యమైన విద్యాబోధన కలదు.ఇన్ని వసతులు ఉన్న ప్రభుత్వ బడులను కాదని ప్రైవేట్ పాఠశాలల్లో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకొనుటకు చేర్చుతున్నారు.అక్కడ అడ్మిషన్ ఫీజు,స్కూల్ ఫీజు మరియు ఇతర ఫీజులు అని వేలకు వేలు ఖర్చు చేయుచున్నారు. అదేవిధంగా పుస్తకాల కోసం కూడా వేల రూపాయలు పెట్టి కొనుచున్నారు.కొందరు తమ స్తోమత ఆలోచించకుండా ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తూ.. ఫీజులు కట్టలేక లక్షల్లో జమైన తర్వాతవిద్యాధికారుల వద్దకు వచ్చి ఫీజులు మాఫీ చేయించండి అని అడుగుతున్నారు.ఇలాంటి కేసులు చాలా మా దృష్టికి వస్తున్నాయి.కావున తల్లిదండ్రులు తమ ఆర్థిక స్తోమత బాగా లేనప్పుడు ప్రభుత్వ బడులలో మీ పిల్లలను చేర్పించి,వారికి నాణ్యమైన విద్య అందించుటకు సహకరించగలరు.మేము వారికి ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు,రూపాయి ఖర్చు లేని నాణ్యమైన విద్యను అందిస్తాము తెలిపారు.

# ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి



జడ్చర్ల జూలై 6, (నిజం చెపుతాం)ఆదివారం భారతీయ జనతా పార్టీ జడ్చర్ల మండల అధ్యక్షుడు యాట రామకృష్ణ ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామం లో జాతీయ ఐక్యత మరియు దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహానేత, విద్యావేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు మరియు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది...ఈ కార్యక్రమంలో బిజెపి జడ్చర్ల మండల్ అధ్యక్షుడు యాట రామకృష్ణ. మండల్ ఇన్చార్జి సామాన్ల నర్సింలు మాజీ అధ్యక్షులు రమేష్ జీ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు కాశన్న ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నరేష్ ముదిరాజ్ మండల కోశాధికారి గౌరీ శంకర్ శివకుమార్ జగదీష్ యాదగిరి బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొని జయంతిని విజయవంతం చేయడం జరిగింది

# ఏజెన్సీలో"ప్రత్యేక చట్టం" చేయాలి

**- ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు**



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 6,(నిజం చెపుతాం) ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో చిన్న బోయినపల్లి నందు ఏర్పాటు చేసిన సమావేశానికి ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల కొరకు "ప్రత్యేక చట్టాన్ని" తీసుకురావడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కూడా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 1986 మరియు 2020ని అనుసరించి ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో లోకల్ క్యాడర్ నందు ఆదివాసులకు ఉద్యోగ కల్పనకు " ప్రత్యేక చట్ట " రూపకల్పనకు ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశ ఏర్పాటుకు ప్రభుత్వ అధికారులను ఆదేశించి, ప్రత్యేక చట్టం తీసుకురావడానికి ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ తీర్మానం చేసి, రాష్ట్ర అసెంబ్లీ ఆమోదంతో "ప్రత్యేక చట్టం" తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న గ్రేడ్ -2భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అఫ్ గ్రేడేషన్ ప్రక్రియకు ప్రత్యేక చొరవ చూపాలని, అప్గ్రేడ్ అయిన కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు ఉపాధ్యాయ మరియు బోధనేతర సిబ్బంది పోస్టులు మంజూరు చేసి నియమకాలు చేపట్టాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నూతన రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఈసం రమేష్ ను నియమించారు.నూతన జిల్లా కమిటీ వివరాలఅధ్యక్షులు: ఇర్పా వెంకన్న(వాజేడు)జిల్లా అధ్యక్షులు:తొలెం చిరంజీవి (వెంకటాపురం)జిల్లా ప్రధాన కార్యదర్శి:గడ్డం లక్ష్మి నారాయణ (వాజేడు)జిల్లా ఉపాధ్యక్షులు: ఇర్పా బాలాజీ (ఏటూరు నాగారం),జిల్లా జాయింట్ సెక్రటరీ,జిల్లా మహిళా కార్యదర్శులుజిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉయిక శంకర్ (ఏఎస్పీ జాతీయ ఉపాధ్యక్షుడు),ఏటిఏ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సోయం హనుమంతరావు,బి.పరమేశ్వరావు,సింగ రవిబాబు,కొర్స రాజేష్,పద్దం సూర్యనారాయణ, తాటి నాగరాజు (ఏఎస్పీ జిల్లా అధ్యక్షుడు),సిద్దబోయిన కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం



జడ్చర్ల జూలై 6 (నిజం చెపుతాం) దేశ స్వాతంత్ర్యం కోసం.కుల రహిత సమాజం కోసం, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం. దేశ ప్రగతిలో సమర్థ వంతమైన పాత్ర పోషించిన భారత మాజీ ఉప ప్రధాని.రక్షణ శాఖ మంత్రి శ్రీ బాబు జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య.రఘుపతిరెడ్డి.మునిసిపల్ కౌన్సిలర్ (రఘురామ్ గౌడ్.సతీష్. శంకర్ నాయక్. ఇంతియాజ్ ఖాన్.కరాటే శ్రీను ఆ మహనీయున్ని స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు.అర్పించారు

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జులై 6: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు కార్యక్రమ కన్వీనర్ ఊరటి మునెందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు దొంగల రాజేందర్ హాజరై ముందుగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల మధుసూదన్ రెడ్డి,తుమ్మేటి రామ్ రెడ్డి, మాచనేని రవీందర్, కంచం నరసింహమూర్తి, శీలం రాజు, మామిడాల శ్రీధర్, గట్ల శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, రాసాకట్ల సందీప్, పాపయ్య మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి రద్దు.

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్, జూన్,6, టౌన్ రిపోర్టర్,హెచ్చు ప్రవీణ్ (నిజం న్యూస్ )రేపు (అనగా) జూలై 7, సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు మంగళవారం జులై 8, రోజున మహబూబాబాద్, కేసముద్రం మండలాలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన ఉన్నందున జిల్లా స్థాయి అధికారులందరు క్షేత్రస్థాయిలో అట్టి పనుల్లో నిమగ్నమై ఉన్నందున అందుబాటులో ఉండనందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు